ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 26, డిసెంబర్ 2023 | 16 పేజీలు


2వ పేజీలో...

# శ్రీరామనవమిని తలపించిన భక్తజన సందోహం

- భద్రాద్రిలో కిటకిటలాడిన భక్తజనం
- మనోహరంగా రామయ్య కళ్యాణం
- అధిక సంఖ్యలో కళ్యాణంలో పాల్గొన్న దంపతులు
- ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిన అధికారులు


2 లో..

# కార్మికులకు అండగా.. కాంగ్రెస్

- కార్మికుల సమస్యల పట్ల గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం
- కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం
- సింగరేణి వ్యాప్తంగా కాంగ్రెస్‌కు కార్మికుల మద్దతు ఉంది
- కార్మికుల సమస్యలపై పూర్తిఅవగాహన ఉంది
- కార్మికులకు అండగా కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ నిలుస్తుంది
- సింగరేణి వ్యాప్తంగా ఐఎన్‌టీయూసీని గెలిపించండి
- కార్మికుల సంక్షేమం.. సమస్యల పరిష్కారం బాధ్యత నాదే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
గత ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల సమస్యలపట్ల అనుబంధ గుర్తింపు సంఘం తెబొగకాసం పూర్తి నిర్లక్ష్యం వహించిందని ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ కార్మికులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, పౌర సరఫరాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇల్లెందులోని జేకే ఉపరితలగనిలో సోమవారం ఎన్నికల ప్రచారం ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని గుర్తింపు సంఘంగా తెబొగకాసం గెలుపులో తానే కీలకభూమిక పోషించానన్నారు.



'గుర్తింపు' ఎన్నికల ప్రచారంలో..

# ఎమ్మెల్యేకు ఘోర అవమానం

- అత్యుత్సాహం ప్రదర్శించిన డీఎస్పీ
- హెడ్డాఫీస్‌లోకి రానీయకుండా అడ్డుకున్న ఎస్అండ్‌పీసీ పోలీసులు
- అందరి ముందు ఎస్ఎస్‌వోను మందలించిన డైరెక్టర్ పా బలరాం

2 లో..

కొత్తగూడెం, డిసెంబర్ 25 - ప్రభాతవార్త:
సింగరేణి సంస్థలో ఈ నెల 27వ తేదీ బుధవారం జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచార కార్యక్రమాలు సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుండటంతో చివరిరోజు కావడంతో అన్ని కార్మిక సంఘాలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుర్తింపు ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ తరపున ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చారు. అయితే ఆయన పర్యటనను దృష్టిలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల


వివరాలు లోపలి పేజీల్లో...



ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామునుంచే ప్రజలు చర్చిలకు క్యూ కట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రార్థనల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచ, దేశవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో జరుపుకునేది క్రిస్మస్ పండుగ అని అన్నారు. క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు, అడ్వాన్స్‌గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. ఏసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మంచి పాలన ఇచ్చే విధంగా ప్రభువు శక్తిని ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

# నేటి నుండి క్రికెట్ పండుగలు

- నెహ్రూ కప్ విజయవంతానికి కృషి చేయాలి : వ్యవస్థాపకులు

16వ పేజీలో...


16వ పేజీలో...

# ప్రజాపాలనపై నేడు మంత్రుల సమీక్ష

- జిల్లా నుంచి అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశం

# గుర్తింపు ఎన్నికలకు సర్వం సిద్ధం

2 లో..

కొత్తగూడెం, ప్రభాతవార్త:
సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 27వ తేదీ బుధవారం కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమొదటిసారిగా సెప్టెంబర్ 09, 1998న, చివరగా అక్టోబర్ 10, 2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు



# కార్మికులకు అండగా కాంగ్రెస్

**(మొదటి పేజీ తరువాయి..)**

గుర్తింపు సంఘంగా తెబొగకాసం గెలిచినప్పటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సూచించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోకపోగా కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కార్మికులు పూర్తి మద్దతు తెలిపి 11 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్నారని సింగరేణి వ్యాప్తంగా రేపు జరగబోయే ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా గెలిస్తే కార్మికుల సమస్యలు, సంక్షేమంపై తానే బాధ్యత తీసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడి అండగా నిలస్తానని అన్నారు. భారాస అనుబంధ తెబొగకాసం గుర్తింపు సంఘంగా కార్మికులకు ఒనగూర్చిందేమీ లేదని కారుణ్యనియామకాల పేరుతో రూ.లక్షలు దండుకున్నారని ఆరోపించారు. ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ తెలంగాణకే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ అండగా నిలవడంతో పాటు సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి చేసేందుకు కొత్త గనుల ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులను సైతం భారాస ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని సంస్థ నిధులను సంస్థ ప్రాంతాల అభివృద్ధికి కాకుండా సిరిసిల్ల, సిద్దపేట, గజ్వేల్ నియోజక వర్గాలతో పాటు హైదరాబాద్‌కు తరలించారని అన్నారు. భద్రాచలంలో వరదలు ముంచెత్తిన సమయంలోను సింగరేణి నిధులను మాత్రమే వినియోగించారు తప్ప ప్రభుత్వ ఏమాత్రం సహకరించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టోలో చెప్పిన విధంగా 2లక్షల ఉద్యోగాల్లో సింగరేణి కూడా ఉందన్నారు. సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటు లేకపోవడంతో కార్మికుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీని గెలిపిస్తే కొత్తగనుల ఏర్పాటుతోపాటు నియామకాల ప్రక్రియ, సింగరేణి ప్రాంతాలకే సీఎస్ఆర్ నిధులను కేటాయించి సింగరేణి ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. గతంలోనే ఎన్నికలు జరగాల్సినప్పటికీ ఓటమి భయంతో కోర్టుకు వెళ్లి ఎన్నికల ప్రక్రియ ఆపారని ఇప్పటికైనా ఓటమి తప్పదని ఐఎన్‌టీయూసీ గెలుపు తథ్యమని అన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలతో కార్మికులతో పాటు తాను మోసపోయానని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మాయమాటలకు తావులేకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత తీసుకుంటానని కార్మికులకు భరోసా కల్పించారు. ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని విస్తరణతో ఇక్కడ విదులు నిర్వహించే కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ అవ్వకుండా ఇక్కడే విధులు నిర్వహించే విదంగా పూర్తి బాధ్యత తీసుకోవడంతో పాటు కార్మికులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఉద్యమ పార్టీలతో సింగరేణి కార్మికులకు ఇబ్బందులే తప్ప మరోటిలేదని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులు కాంగ్రెస్‌పార్టీ అనుబంధ ఐఎన్‌టీయూసీని గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీలో చేరిన పలువురు కార్మికులను ఆయన కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. కారుణ్య నియామకాల కోసం కార్మికులు రూ.లక్షలు లంచాలుగా ఇవ్వాల్సిన అవసరం లేదని ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా గెలిస్తే ఒక్కరూపాయి ఊడా లేకుండా నియామకాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం, నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, దొడ్డ డానియోల్, పులి సైదులు, ఎస్‌కే జానీ, మహబూబ్, కొండూరి చిన్న, గోచికొండ సత్యనారాయణ, బోలా కుమార్‌సింగ్, జె.వెంకటేశ్వర్లు, మాధవ్, కళ్లెం కోటిరెడ్డి, ఇమామ్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కేసీఆర్ మాటలను నమ్మి మోసపోయా

**- ఐఎన్‌టీయూసీ గెలిస్తే కార్మికుల కష్టాలు తీరుతాయి**

**- ప్రచారం చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త:**

కేసీఆర్ మాటలను నమ్మి నేను మోసపోయానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణిఎన్నికల ప్రచారంలో భాగంగా ఏరియాలోని పీవీకే5 ఇంక్లైన్, జీఎం కార్యాలయం, హెడ్డాఫీస్‌లలో ఏరియాలో ఐఎన్‌టీయూసీ తరపున మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నటరాజ్‌లు పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అనేక కార్మిక సంఘాల నుంచి ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో చేరిన కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2017 సింగరేణి కారఇ్మక సంఘం ఎన్నికల్లో కేసీఆర్ మాటలు నమ్మి తాను మోసపోయానని, తనతో పాటు నమ్మిన కార్మికులు సైతం మోసపోవడమే కాక కార్మికుల కష్టాలు విన్నవించుకునే సందర్భం కూడా మనకు దొరకలేదన్నారు. మొన్న జరిగిన సార్వక్రతి ఎన్నికల్లో సింగరేణి 12 ఏరియాల్లో 11 అసెంబ్లీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అబ్యర్థులను గెలిపించి కేసీఆర్ పార్టీకి బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు. ఏఐటీయూసీ యూనియన్‌కు చెందిన నాయకుని మొన్ననే మనం కొత్తగూడెం నియోజకవర్గం గెలిపించుకోవడం జరిగిందన్నారు. కానీ వారు మాత్రం సింగరేణి ఎనినకల్లో సొంతంగా పోటీ చేస్తామంటూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కనుక కార్మికుల సొంతింటి కల కోసం 250 గజాల ఇళ్ల స్థలం, 20 లక్షల రూపాయల వడ్డీలేని రుణం సింగరేణి కార్మికులకు అందిస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 23వ తేదీన సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్రమకులకు సెలవుదినంగా ప్రకటిస్తామని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేట్ పంర చేయాలని చూస్తుందనానరు. బీజేపీ అనుబంధ సంస్థ బీఎంఎస్‌కి కార్మికులు సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# శ్రీరామనవమిని తలపించిన భక్తజన సందోహం



**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకునేందుకు సోమవారం భక్తులు పోటెత్తారు. దీంతో భక్తజన సందోహం శ్రీరామనవమిని తలపించింది. సోమవారం సెలవుదినం కావడంతో అనేక మంది అధికారులు, భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు అమరవాది గోపాలకృష్ణమాచార్యులు, పొడిచేటి రామభద్రాచార్యులు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్లార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు. సుమారు 162 మంది దంపతులు శ్రీస్వామి కళ్యాణాన్ని అంగ రంగ వైభవోపేతంగా నిర్వహించారు.

**–భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దీంతో స్వామి వారి గర్భాలయంలో ప్రవేశం నిలిపి వేసి భక్తులందరూ త్వరగా స్వామి వారి దర్శనం చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామఘోషతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. అదేవిధంగా అన్నదాన సత్రం వద్ద అన్నప్రసాదానికి దూరం నుండి వచ్చిన భక్తులు బారులు తీరారు. అందరికి అన్నప్రసాదం అందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆదివారం రాత్రికి సుమారు 18వేల మంది శ్రీస్వామి వారిని దర్శించుకున్నట్లు దేవస్థాన అధికారులు వెల్లడించారు.

# ఎమ్మెల్యేకు ఘోర అవమానం

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన కొత్తగూడెం డీఎస్పీ, సింగరేణి ఎస్అండ్‌పీసీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారం చేసేందుకు హెడ్డాఫీస్‌కు వచ్చిన టీబీజీకేఎస్, సీఐటీయూ నాయకులను పోలీసులు, ఎస్అండ్‌పీసీ సిబ్బంది గేటు వద్ద ఆపివేసి మంత్రి పొంగులేటి పర్యటన, ప్రచారం జరుగుతోందని, ఎవరూ లోనికి వెళ్లవద్దని, కావాలంటే ఆయన పర్యటన ముగిసిన తర్వాత మీరు ప్రచారం చేసుకోండని వారిని అక్కడే ఆపివేశారు. ఆ తర్వాత ఏఐటీయూసీ నాయకులు హెడానడఫీస్‌కు రాగా ఈ సమయంలో ప్రచారం చేయకూడదని, మంత్రి ప్రచారం ఉందని, బందోబస్తులో భాగంగా మీరంతా వెనక్కి వెళ్లిపోవాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెడ్డాఫీస్‌కు చేరుకోవడంతో ఆయనను చూసిన ఎస్అండ్‌పీసీ సిబ్బంది హెడ్డాఫీస్ గేట్లు మూసివేశారు. ఇది చూసిన ఎమ్మెల్యే ఆగ్రహానికి లోనయ్యారు. ఎందుకు ప్రచారం చేసుకోనివ్వడం లేదని, ఎందుకు అడ్డుకుంటున్నారని చెప్పినా కానీ డీఎస్పీతో పాటు ఎస్అండ్‌పీసీ సిబ్బంది అడ్డుకోవడం సరికాదని, వారికో న్యాయం, మాకో న్యాయమా అని నిలదీశారు. ఎంత చెప్పినా కానీ ఎమ్మెల్యేను సైతం లోనికి వెళ్లనీయకుండా అడ్డుకున్న విషయం తెలుసుకున్న డైరెక్టర్ (పా) బలరాం వెంటనే హెడ్డాఫీస్ ప్రధాన గేటు వద్దకు వచ్చి సెక్యూరిటీ సిబ్బందిని నిలదీశారు. ఎలాంటి గొడవలు జరగకుండా ఆయన నచ్చజెప్పారు. అందరి ముందు ఎస్ఎస్‌వోను మందలించారు. ఎమ్మెల్యే కూనంనేనిని హెడ్డాఫీస్‌లోకి తీసుకెళ్లారు. నియోజకవర్గ ఎమ్మెల్యేను అవమానించడం సరైంది కాదని నియోజకవర్గ ప్రజలు, సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పర్యటన ఉంటే ఎమ్మెల్యేను అవమానించడం సరికాదని చెప్తున్నారు.

# గుర్తింపు ఎన్నికలకు సర్వం సిద్ధం

ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా సింగరేణిలో 11 ఏరియాలలో 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో కార్పొరేట్ ఏరియా సింగరేణి భవన్ హైదరాబాద్‌లో 04 పోలింగ్ కేంద్రాలు, కొత్తగూడెం రుద్రంపూర్‌లో 06, ఇల్లందులో 03, మణుగూర్‌లో 07, ఆర్జీ 1లో 11, ఆర్జీ 2లో 06, ఆర్జీ 3లో (అడ్రియాలను కలుపుకొని) 06, భూపాలపల్లిలో 09, బెల్లంపల్లిలో 05, మందమర్రిలో 11, శ్రీరాంపూర్ ఏరియాలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్ధతిలోనే నిర్వహించడం జరుగుతుంది. పోలింగ్, పోలీస్, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి నియమించారు. ఈ నెల 23న పోలింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి, భూపాలపల్లిలలో రీజియన్‌ల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను ఆయా జిల్లాలకు సంబంధించిన ఆర్డీఓ స్థాయి అధికారి, కేంద్ర కార్మిక శాఖ నుంచి రీజనల్ లేబర్ కమీషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ లేబర్ కమీషనర్ (సెంట్రల్), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సెంట్రల్ నిర్వహించారు. ఈ నెల 27న ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా కేంద్ర కార ఇమక శాఖకు సంబంధించిన అధికారులు మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్డీఓ స్థాయి అధికారులు, తహాశీల్దార్లు, తగినంత పోలీసు సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాలో జరుగుతున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. సింగరేణి యాజమాన్యం అందరినీ సమన్వయం చేసుకుంటూ గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏరియాలల ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 27న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించే ఎన్నికలలో ఎన్సిడబ్ల్యూఎ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి ఓటరు తమ గుర్తింపు కార్డును వెంట తీసుకొని, ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. గతంలో 6 దఫాలుగా ఎన్నికలు నిర్వహించిన విధంగానే ఈ సారి కూడా శాంతియుత, సుహృద్భావ వాతావరణంలో నిర్వహించేందుకు కార్మికులు, కార్మిక సంఘాలు, అధికారులు, ప్రభుత్వం పంపిణీ కేంద్ర కార్మిక శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, ప్రెస్ సిబ్బంది సహకరించాలని యాజమాన్యం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన భద్రాద్రి వాసి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

ముంబైలో ఈ నెల 21వ తేదీ నుండి 25 వరకు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలంకు చెందిన సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు 105 కేజీల మాస్టర్స్ విభాగంలో బంగారు పథకం సాధించగా, సరియం భరత్‌కుమార్ 59 కేజీల జూనియర్స్ విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు జిమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డి ఇచ్చిన కఠోర శిక్షణ వల్లనే ఈ విజయం సాధించినట్లు గెలుపొందిన క్రీడాకారులు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు అభినందించగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, భద్రాచలం పట్టణ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజీ, ఫారెస్టు డిప్యూటీ రేంజర్ గుగులోత్ శోభన్‌నాయక్, గోల్డ్ యూనియన్ అధ్యక్షుడు ఇజ్జాడ ప్రభాకర్, బాగాల వీరారెడ్డిలు అభినందించారు.

# సింగరేణి కార్మికులనూ మోసం చేసిన కేసీఆర్

## సింగరేణిలో ఆరు ఐఎన్‌టియుసి గ్యారెంటి పథకాలు
## సింగరేణిలో మూడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేస్తాం
## సింగరేణి డే ని సెలవు దినంగా ప్రకటిస్తాం
## సింగరేణి ఎన్నికల ప్రచారంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి





*సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సింగరేణి కార్మికులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుకాని వాగ్దానాలు చేసి కార్మికులను నిలువునా మోసం చేసి సింగరేణిలో ఎన్నికలు జరపకుండా ఏడేళ్ల నుండి తాత్సారం చేసుకుంటూ వచ్చారని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణిలో రెండేళ్లకోసారి జరగాల్సిన కార్మికుల ఎన్నికలు నాడు గెలిచిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం కార్మికుల హక్కులను కాలరాస్తూ ఎనిక్నలు నిర్వహిస్తే తాము ఓడి పోతామని ఎన్నికలు జరగకుండా కోర్టుకు వెళ్లి కాలయాపన చేశారని కార్మిక సోదరులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని రేపు 27న సింగరేణి వ్యాప్తంగా జరగనున్న ఎన్నికలలో ఐ ఎన్‌టయుసీ గడియారం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. సింగరేణి కార్మికుల ప్రచారంలో భాగంగా సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డ్‌న్‌లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరై మాట్లాడుతూ నాడు సింగరేణి కార్మికులకు కేసీఆర్ చేసిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలయాపన చేసినటువంటి ఆ పార్టీ అనుబంధ సంఘమైన టీబిజికెఎస్‌ను మరియు మనకు ప్రతిపక్షంగా ఏఐటియుసి సంఘాలు పోటీలో ఉన్నాయని, కార్మికుల మొక్క హక్కులు, వారి సౌకర్యాల కోసం కృషి చేసే సంఘమైన ఐఎన్‌టియుసిని గడియారం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులను మంత్రి కోరారు. అదే విధంగా సింగరేణి కార్మికుల చిరకాల కోరికైన ఇంటి స్థలం 250 గజాలతో పాటు వడ్డీ లేకుండా రూ. 20 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తామని, అదే విధంగా సింగరేణి గనుల ప్రైవేటీకరణన అ డ్డుకుంటామని, ఇప్పుడున్న ఏరియా హస్పిటల్ స్థానే సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్స్‌ను ఏర్పాటు చేస్తామని, మహిళా కార్మికులకు అన్నిమౌలిక వసతులు కల్పించి సర్ ప్లేస్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, అదే విధంగా కార్మికులు కట్టే ఇన్‌కమ్ టాక్స్‌లను సంస్థచే కట్టించే విధంగా చర్యలు తీసుకుంటామని సత్తుపల్లిని సింగరేణి ఏరియాగా ప్రకటిస్తామని, ఇవన్నీ కావాలంటే ఐఎన్‌టియుసి గడియారం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా కార్మికులను కోరారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమని మనది ప్రజల రాజ్యమని, సింగరేణి యాజమాన్యనం పిలిపించుకొని మీకు కావాల్సినటువంటి పనులు మనం చేయించుకుందామని, ఈ అ వకాశాన్ని సింగరేణి కార్మికులు ఐఎ న్‌టియుసిని గెలిపించి సధ్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి కార్మికులను కోరారు. సత్తుపల్లిలోని జేవీఆర్, కిస్టారం ఓసీలలో పనులు చేస్తున్న 350 మంది కార్మికులు నిత్యం కొత్తగూడెం నుండి వచ్చి విధులు నిర్వహిస్తున్నారని, వీరందరికీ అధనపు బస్సులు కల్పించడమే కాకుండా వారికి ఇక్కడ క్వాటర్స్ నిర్మాణాన్ని కూడా చేపట్టి సకల సౌకర్యాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి సింగరేణిలో ఉన్నటువంటి బీఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ సంఘానికి చెందిన నాయకులు కొత్తగూడెం ఏరియా ఆ సంఘం ఉపాధ్యక్షులు ఎండి. రజాక్‌తో పాటు, ఆల్ బర్ట్, గపనేని శ్రీనివాసరావు, చెన్నకేశ్వరరావులతో పాటు ఆ సంఘానికి చెందిన నాయకులు పెద్ద ఎత్తున మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసిలో చేరగా, వారిక కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఐఎన్‌టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్, చల్లగుళ్ల నర్సింహారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మావతి, సింగరేణినాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## పలు చర్చిల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

*సత్తుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:*

క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణ మరియు గ్రామాలోని చర్చిలను సుందరంగా తీర్చి దిద్ది రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి క్రైస్తవ సోదర, సోదరీమణులు తెల్ల వారుజామునుండే చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినం రోజు అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లోని ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనల అనంతరం కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచారు. క్రిస్మస్ ప ండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కిష్టాపురం చర్చిలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు హాజరై క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. అనంతరం చర్చిల ఫాస్టర్‌లు ఎమ్మెల్యే రాఘమయిని ఐదేళ్ల పధవీకాలంలో ప్రజలకు మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని లోకరక్షకుడు ఏసుక్రీస్తు ఆమెకు తోడుగా ఉంటూ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించారు. గంగారం, రేజర్ల, సత్తుపల్లిలోని పలు చర్చిలలో ఈ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకల్లో ఎమ్మెల్యే రాఘమయి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యమ్రంలో కొత్తూరు ప్రభాకర్‌రావు, కిష్టాపురం సర్పంచ్ పి. పుల్లమ్మ, చల్లగుళ్ల నర్సింహారావు, ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, గోలి ఉషారాణి శ్రీనివాసరెడ్డి పలువురు నాయకులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.





# నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీ- వ్యక్తి మృతి

*కల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం వద్ద ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని ద్విచక్ర వాహనంపై ఉన్న వేము రామారావు (35) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరులోని బంధువులు ఇంటి నుంచి ఆదివారం రాత్రి స్వగ్రామమైన పెనుబల్లి మండలం, కర్రాలపాడు వెళుతుండగా రామకృష్ణాపురం వద్ద చెరుకు ట్రాక్టర్ చెరుకు లోడుతో కల్లూరు వైపు వస్తుండగా ఎదురెదురుగా ఢీకొనడంతో రామారావు మృతిచెందినట్లు పోలీస్‌లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రబ్బునీ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు



*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలంలో గౌతమిపురం కాలనీలోని రబ్బునీ చర్చ్‌లో పాస్టర్ రవి చేతుల మీదుగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులు మాజీ ఎంపీటీసీ మంద నాగరాజు, జిల్లా మాజీ ప్రణాళిక బోర్డు మెంబర్ చెన్నం ప్రసాద్, సర్పంచ్ సిరిపురం స్వప్న, మాజీ సర్పంచ్ జక్కం బలరాం, మాజీ ఎంపీపీ రోసిరెడ్డి, ప్రముఖ టివి చేనాల్ రిపోర్టర్ గుద్దేటి ప్రవీణ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఖాన్, బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మహిళ మండల అధ్యక్షురాలు భూక్య సుగుణ, దుద్దుకురి కృష్ణ, చిప్ప రాజు, దాసరి సంభ, నందీపాటి కళావతి, ఎస్‌కే.హుసేన్, వెయిటింగ్ పాషా, ప్రముఖ రిపోర్టర్ ఘని, దేఘాల ధర్మయ్యా, వాజిద్ గ్రామస్తులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకలించాలి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకిలించాలని, అప్పుడే సమాజం అభ్యుదయం వైపు నడుస్తుందని, అభివృద్ధి చెందుతుందని, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కులాన్ని, మతాన్ని పెంచి పోషిస్తున్న మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టిన అంబేద్కర్ మార్గంలోనే నేడు కుల వృక్ష వ్యతిరేక పోరాట సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రం పత్రలను తగలబెట్టారు. మచ్చా మాట్లాడుతూ.. మనుషలను మనుషులుగా చూడని మనుధర్మ శాస్త్రంను డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న తగలబెట్టారని అన్నారు. మెజారిటీ ప్రజలకు మానవ హక్కులను మృగ్యం చేసేది మనుస్మృతి అన్నారు. కులం యొక్క పునాది మతంలోనే ఉందని ఆ మతానికి ఆధారం మనుధర్మ శాస్త్రం అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మనుధర్మ శాస్త్ర భావాలను ప్రజలను తిరస్కరించాలని, వ్యతిరేకించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోరాడ శ్రీనివాస్, గడ్డం స్వామి, కెవిపిఎస్ పట్టణ నాయకులు కృష్ణార్జునరావు, కొరస రవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టాపన పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీసంఘవేశ్వర స్వామి శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టాపన మహోత్సవం పూజలు సోమవారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు యశ్వంత్ శర్మ, రాఘవశర్మ, నూతన శర్మ, జోశిశర్మల ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు. తొలుత మహాగణపతి పూజా, పుణ్యాహవచనం,



అగ్నిప్రతిష్ట, సకల దేవత భద్రమండలి పూజ, సకల దేవత కలశ స్థాపన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సీతారాంపురం గ్రామానికి చెందిన పాలదుగు శివరామకృష్ణ పద్మజ దంపతులు, ఎం.శివరామకృష్ణ, సరోజిని దంపతులు, వియ్యపు అనిల్, రేణుక దంపతులు, పెద్దాడ శివకృష్ణకాంత్ కుటుంబసభ్యులు, గోగినేని శ్రీనివాసరావు, భారతి దంపతులు పూజలో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.




## సురేష్‌ను టీఏజీఎస్ నుండి బహిష్కరిస్తున్నాం



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు గత కొంతకాలం నుండి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తుండగా వజ్జా సురేష్‌ను సంఘం నుండి బహిష్కరిస్తున్నట్లు జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సున్నం గంగ, జిల్లా సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, జిల్లా కోశాధికారి సోయం జోగారావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో క్రిస్మస్ వేడుకలు





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం దుమ్ముగూడెం మండలంలోని పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతికి, సహనానికి యేసు క్రీస్తు ప్రజలకు మార్గదర్శకంగా ఉన్నారని, పలువురు వక్తలు పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధనలు మానవజాతిని సన్మార్గంలో పెట్టేందుకు ఉపయోగపడతాయని, ఈ సందర్భంగా పలువురు తెలిపారు. మండల పరిధిలోని ములకపాడు, కే.ఎన్.పేట, దుమ్ముగూడెం, పెదనల్లబెల్లి, బైరాగులపాడు తదితర గ్రామాల్లో క్రిష్టియన్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్య బాధితుడికి రూ.6వేల ఆర్థిక సహాయం



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జింకల గూడెం గ్రామానికి చెందిన సయ్యద్ కాశీమ్‌కి రూ.6వేలు ఆర్థిక సహాయం అందించారు. కాశీమ్ నిరుపేద కుటుంబం కావడంతో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత రెండు నెలల క్రితం తీవ్ర అనారోగ్యంతో ఉండగా హాస్పిటల్‌కి వెళ్ళడం జరిగింది. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి కిడ్నీ ఇన్ఫెక్షన్, మూత్రాశయంలో గడ్డ ఏర్పడిందని, వెంటనే తొలగించాలని చెప్పడంతో ఆపరేషన్ చేసి గడ్డను తొలగించడం జరిగింది. అప్పటి నుండి ఇంటి వద్దనే ఉంటడటంతో మందులు ఖర్చులకు ఇబ్బంది పడుతూ, ఇల్లు గడవడం కూడా కష్టంగా ఉందని దాతలు సహాయం చేయగలరని వేడుకుంటున్నారు. ఈ విషయం నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.6వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల కొండా రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కూడా కాశీమ్‌కి నేస్తం ట్రస్ట్ అండగా ఉంటుందని, అలాగే ఆపదలో ఉన్న పేదవారికి తమ వంతు సహాయం చేయడానికి నేస్తం ట్రస్ట్ ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సభ్యులు సుంకా సురేష్, డి.బాల నారాయణ రెడ్డి, గ్రామస్తులు షేక్ మదార్, షేక్ మౌలానా, షేక్ జమాల్, షేక్ పెద్ద హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో బూర్గంపహాడ్, సారపక, మోరంపల్లి బంజర్, రెడ్డిపాలెం, సోంపల్లి, ముసలమడుగు, గ్రామాలలో సోమవారం క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి కుటుంబ సమేతంగా చర్చిలలోకి వచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోంపల్లి గ్రామంలోని బేతేలు ప్రార్థన మందిరంలో పాస్టర్లు పండగ జోసెఫ్ రాజ్, బర్ల వెంకటర్నతం వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ లోకములో పాపము, అపరాధముతో ఉన్నవారిని రక్షించడానికి కన్యకైనా మరియమ్మ గర్భమందు ఏసుక్రీస్తు జన్మించినాడు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుచుకున్న ఎడల వారి జీవితాలలో శాంతిని, నెమ్మదిని, సమాధానము, ఆనందము కలుగుతుందన్నారు.

## ఘనంగా వాజ్పేయి జయంతి వేడుకలు



**చర్ల ప్రభాతవార్త:** భారత రత్న అవార్డు గ్రహీత, దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి జయంతి వేడుకలు మండల సీనియర్ నాయకులు యడ్లపల్లి శేషగిరి రావు ఆధ్వర్యంలో చర్ల మండల బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కో కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్ మాట్లాడుతూ.. అటల్ బీహార్ వాజ్పేయి మంచి వక్త, మంచి కవి, భావుకుడు, మేధో సంపన్నుడు అని, రాజనీతిలో అపర చాణక్యుడని, ప్రధానిగా దేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందించిన ధీశాలని, అవసరం అయితే ప్రతిపక్షంలో కూర్చుకుంటాం కానీ అధికారం కోసం దిగజారం అని, ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కోరిన ఆదర్శ నాయకుడని, పార్టీలకు అతీతంగా నేటి రాజకీయ నాయకులు వాజ్పేయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాల ఆంక్షల బెదిరింపులు లెక్క చేయకుండా ప్రోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించిన ధైర్యవంతుడు, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ జాతీయ రహదారుల రూపకర్త, గ్రామాలను ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశంలోని అన్ని గ్రామాలను, రహదారులు నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు గంజి వెంకటరావు, కొండేటి చంద్రశేఖర్, గిరిజన నాయకులు చిడెం లీల జగన్మోహన్ రావు, ఓబీసీ నాయకులు మద్దెల ఉదయ్, మద్దెల ఉపేంద్ర, పగడాల శ్రీధర్, చుక్కా శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు



**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :** భారత రత్న అవార్డు గ్రహీత, దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పేయి జయంతి కార్యక్రమం బీజేపీ భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు అధ్యక్షతన భద్రాచలం బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు మాట్లాడుతూ .. దేశానికి సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో చూపించిన ప్రధాని అని కొనియాడారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి నౌదడవోలు నాగబాబు ఆధ్వర్యంలో స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ట్రిపుల్ ఎక్స్ చక్రవరి, జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, మండల ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయ్ జయంతి



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భారతదేశ మాజీ ప్రధాని అటల్ విహారి వాజ్‌పేయ్ జన్మదినాన్ని దుమ్ముగూడెం మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని నడికుడి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో అటల్ విహారీ వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అటల్ బీహారీ వాజ్‌పేయ్ మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసి అవినీతికి తావులేకుండా భారతదేశ అభివృద్ధి కోసం చేశారని, గ్రామాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అపకా శ్రీనివాస్, తెల్లం చలపతి, కాక రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.




# బాబోయ్ చలి చంపేస్తోంది

బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. గత వారం, పది రోజులుగా రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ప్రజలు ఇండ్ల నుంచి బయటికి రావాలంటే చలికి వణికి పోతున్నారు. ఉదయం మంచు కారణంగా రోడ్లు కనపడని స్థితిలో తొమ్మిది గంటల తర్వాత వాహనాలు రోడ్లపై రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇక పలు జిల్లాల్లో రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు తగ్గిపోతుండంతో ఏకంగా 6.6 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు వణికిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మంచు కురవడం సాధారణం అయినప్పటికీ శీతల గాలులు ఈశాన్యం నుంచి బలంగా వీస్తున్నాయి.

అలాగే హైదరాబాద్‌లోనూ చలి తీవ్రత పెరుగుతుంది. గత వారం రోజులుగా నగరంలో రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. రానున్న రోజుల్లోనూ రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉంది. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక ప్రకారం.. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదు అవుతున్నాయని వెల్లడించింది. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో చాలామంది రాత్రిపూట, తెల్లవారు జామున వెచ్చని దుస్తులు ఉపయోగిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోయాయి.

ఈ సమయాల్లో ఆస్తమా, చర్మ సంబంధ, హృద్రోగ బాధితులు, చిన్న పిల్లలకు న్యూమోనియా వ్యాధుల భయం ఉన్న వారు జాగ్రత్త వహించాలని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే ఈశాన్యం వైపు నుంచి వీస్తున్న చలి గాలులు ప్రభావంతో తెలంగాణలో చలి తీవ్రత రోజు రోజుకు పెరిగిపోతుంది. పడిపోతున్న ఉష్ణోగ్రతలతో జనం చలికి వణికి పోతున్నారు. చలి ప్రభావం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలపై తీవ్రంగా ఉండగా హైదరాబాద్ నగరంలోనూ దాని ప్రభావం చూపిస్తుంది.

## క్రీస్తు సందేశం ప్రపంచ మానవాళికి అనుసరణీయం

బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



భారతదేశంలోని ఏకత్వానికి, మత సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ, ప్రేమ, దయ, కరుణ క్రీస్తు సందేశమని, క్రీస్తు చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించాలని బోనకల్ ఎస్ఐ సాయికుమార్ అన్నారు క్రీస్తు జన్మదినం అందరికి పవిత్రమని, ఏసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని, ప్రభువైన ఏసు మానవాళికి ఆదర్శనీయడని అన్నారు. అందరూ క్షమాగుణం, సేవాభావం, మానవత్వం కలిగి ఉండాలన్నారు. క్రీస్తు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కుల, మతాలకు అతీతంగా మెలగాలని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శకాలని ఎస్ఐ అన్నారు. మండల ప్రజలకు ముందుగా క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గీత కార్మిక సంఘం సమావేశం

బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని ఆళ్లపాడులో గీత కార్మిక సంఘం భవనంలో గీత కార్మిక సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం ఆధ్వర్యంలో గీత కార్మికుల తాటి చెట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కందుల సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గీత కార్మికులకు అమలు చేయాలని, త్వరలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బిసి సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కందుల పాపారావు, కందుల శ్రీనివాసరావు, మరీదు వెంకటేశ్వర్లు, బండి నాగేశ్వరరావు, మంద చిన్న రామయ్య, మరీదు మంగయ్య,మరీదు రోశయ్య, మరీదు రవి, మరీదు రాంబాబు, మంద అచ్చయ్య, డ్రైవర్ బండి ఊపి నర్సింహులు, నరేష్, అరవపల్లి గోపి, మరీదు రామకృష్ణ, మంద వెంకటేశ్వర్లు, మంద నర్సింహారావు, మరీదు వేణు నాగసాయి, తోట వెంకన్న, బొమ్మగాని సాంబయ్య, మరీదు, వీరబాబు, సురభి వెంకటేశ్వర్లు, మరీదు సైదేశ్వరరావు, మరీదు గురుమూర్తి, మరీదు కృష్ణయ్య, కందుల వెంకయ్య, మరీదు వెంకటేశ్వర్లు, మరీదు సైదులు, మరీదు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో మల్లు నందిని




బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆదివారం పాల్గొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్ కట్‌చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభలో నందిని విక్రమార్క మాట్లాడుతూ ఏసు క్రీస్తు ఎల్లప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు ప్రతి ఒక్కరూ క్షమాగుణంతో సర్వప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖ శాంతులతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చర్చి నిర్వాహకులకు అమ్లిఫైర్ వితరణ



బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త

పలువురికి ఆదర్శంగా నిలుస్తూ భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ఆర్ఐ భాగం రాకేష్ క్రిస్మస్ సందర్భంగా గోవిందాపురం (ఎ) గ్రామంలోని ఆర్‌సిఎం చర్చి నిర్వాహకులకు రూ.15వేల విలువ గల అమ్లిఫైర్ సౌండ్ సిస్టంను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ తరుపున మరిన్ని సేవా కార్యక్రమాలు తలపెడుతున్నామన్నారు. ఇప్పటి వరకు ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో మూడు గ్రామ పంచాయతీల్లో వీధి లైట్లను వితరణగా అందజేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వెనకడుగు వేయకుండా తమ సేవలు కొనసాగించారు. తమ సేవా ఫౌండేషన్ ద్వారా క్రీడా రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు. సేవలు కొనసాగించడం హర్షణీయమని అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాగం పాపారావు, మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, కావూరి వెంకటరావు, గుండపనేని రాజేంద్ర బాబు, ఎస్‌కె.రంజాన్‌అలీ, గండమాల రాయప్ప, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిపిఐ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి



బోనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం తాడిత, పీడిత ప్రజల అభివృద్ధి కోసం 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 98 వసంతాలు పూర్తి చేసుకుని 99 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. సోమవారం ముష్టికుంట్ల గ్రామంలో మాట్లాడుతూ మనిషిని మనిషి దోపిడీ చేయని సమసమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిందన్నారు. పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టామన్నారు. ఎందరో అమర వీరులు నేకొరిగారని, మరెందరో ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేశారని అన్నారు. అమర వీరుల ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని డిసెంబర్ 26న వాడవాడలా ఎర్రజెండాలు ఎగరవేసి సిపిఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలని కోరారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో బాధితుల పక్షాన నిలబడి ప్రేమను పంచడం అందరికి సమదృష్టితో చూడడం ద్వారా క్రీస్తు ఆశించిన శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బోళ్ల ప్రసాద్ రావు, ఆకెన పవన్, మరీదు వెంకటేశ్వరరావు, బొడ్డుపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షకుడు ఏసుక్రీస్తు

నెల్లికుదురు,డిసెంబర్ 25, ప్రభాతవార్త

క్రిస్మస్ పర్వదినాన్నిపురస్కరించుకొని మండలంలోని వడ్డెకొత్తపల్లి, చిట్యాల, గుంట్లకుంట గ్రామాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్‌నాయకులు క్రిస్టియన్‌లకు క్రిస్మస్ దుస్తులను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మతసామరస్యాన్ని కాపాడుతుందని రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు రక్షణ కల్పిస్తుందన్నారు. ప్రజల మధ్య శాంతి, ఐక్యత నెలకొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు డేవిడ్‌రాజ్, వెంకటరత్నం, జలగం జాషువా, నాయకులు బందారు వెంకన్న, దంతాలపల్లి రవి, ఉపేందర్, పల్లపు శ్రీనివాస్, పాక శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, మొగులగాని శారద, పల్లపు మహేష్, ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, రజినీకాంత్, చిట్యాల శోభ, రాములు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ములకలపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం క్రైస్తవులు ఘనంగా జరిపారు. మండలంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు హాజరై పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్లు క్రీస్తు జననం, క్రిస్మస్ పండుగ విశిష్టతను క్రైస్తవులకు బోధించి ఆశీర్వచనాలు అందించారు. మండల కేంద్రమైన ములకలపల్లి బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ప్రేమ్‌దాస్ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు కొమ్ము నాగరాజు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు, సంఘస్తులు, మతగురువులు పాల్గొన్నారు.

## సింగరేణి స్థలాన్ని కబ్జా కోరులో నుంచి కాపాడాలి



చుంచుపల్లి, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: నియోజకవర్గంలో కోట్ల రూపాయల సింగరేణి స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని, సింగరేణి అధికారులు చోద్యం చూస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి యెర్రా కామేష్ విమర్శించారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి మండల తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో కబ్జాకు గురైన సింగరేణి స్థలాన్ని సందర్శించారు. సింగరేణి స్థలాలను కాపాడటంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని, గతంలో ఇక్కడ ఉన్న సింగరేణి క్వార్టర్లను కూలిపోవడంతో సదరు ఖాళీ స్థలంపై కన్నేసిన కబ్జా దారులు ఖాళీ స్థలాన్ని చదును చేసి స్తంభాలు పాతి ఆటలు ఆడటం కోసం అని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, సదరు స్థలంపై కన్నేసిన పాఠశాల యజమాని స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, పోలే కనకరాజు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు దుస్తుల పంపిణీ

జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేసినట్లు సత్యసేవ మహిళా సంక్షేమ సంఘం చైర్‌పర్సన్ గంధమాల్ల మహిమ రాణి తెలిపారు. ఈసందర్భంగా మహిమ రాణి మాట్లాడుతూ జనగామ పట్టణంలో సోమవారం ఇందిరమ్మ కాలనీలోని నిరుపేద మహిళలకు సత్యసేవ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన దుస్తులను అందచేసినట్లు తెలిపారు. మనకు ఉన్నదానిలో కొంత నిరుపేదలకు సాయం చేసి పేదలకు చేయూతను అందించడంలో కలిగిన ఆనందం మరెక్కడ లభించదని తెలిపారు. ప్రతీ క్రిస్మస్ సందర్భంగా తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో మెలగాలని సందేశాన్ని అందిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పాల్వంచ, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: యేసుక్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి అంబేద్కర్ కాలనీ మెర్సీ ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ సంబురాలు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మాట్లాడుతూ... ఏసుక్రీస్తు ప్రభువు వారి అందరినీ చల్లగా చూడాలని, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. కేక్ కటింగ్ చేశారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాపణ కలిగి ఉండాలని రాష్ట్రం కాంగ్రెస్ నాయకత్వంలో అభివృద్ధి చెందాలని, ప్రగతి బాటలో పయనించాలని ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో జిల్లా పాస్టర్స్



అసోసియేషన్ అధ్యక్షుడు జాన్ విల్సన్, పాస్టర్ దయాకర్, కొమ్మరాజు, విజయ్, రాంబాబు, దేవ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీలో భారీ చేరికలు



కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో వివిధ కార్మిక సంఘాల నుంచి భారీ సంఖ్యలో సింగరేణి కార్మికులు ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘంలో జాయిన్ అయ్యారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కష్టపడి పనిచేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలని, ప్రతీ కార్మికుడు కష్టపడి గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం, మన పార్టీకి సింగరేణి కార్మిక సంఘం అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, ప్రభాకర్, మల్లికార్జున్, ముప్పవరపు సోమిరెడ్డి, ఎండీ రజాక్, మల్లికార్జున్, తూము చౌదరి, ఆళ్ల మురళి, చీకటి కార్తిక్, నాగేంద్ర త్రివేది, సత్యనారాయణ రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.

## గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలి



గార్ల, ప్రభాతవార్త: గత ప్రభుత్వ అసంబద్ధంగా నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా ఇక్కడి మండలాల ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా మహబూబాబాద్ జిల్లాలో కలిపిన గార్ల, బయ్యారం మండలాలను తిరిగి ఖమ్మం జిల్లాలోనే కలపాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారకరామారావు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో యేండ్ల తరబడి నుండి గార్ల, బయ్యారం మండలాలు ఖమ్మం జిల్లాతో ఒక విశిష్టమైన అనుబంధం ఉందన్నారు. గతంలో తెలంగాణ జెఏసి చైర్మన్‌గా, మహబూబాబాద్ జిల్లా జెఏసి కో-చైర్మన్‌గా మండలాలను ఖమ్మం జిల్లాలోనే కొనసాగించాలని ఆనాటి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరంగా ఇల్లందులోను జిల్లా భద్రాద్రి కొత్తగూడెం కాగా జిల్లా పరంగా మహబూబాబాద్‌లోను ఉండటం మండలాల ప్రజలకు మానసిక ఖమ్మం జిల్లాటనే ఉండాలని ఉన్నదన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొన్నివ మండలాలు వికారాబాద్‌లో, కొన్నిమండలాలు జహీరాబాద్‌లో, కొన్ని మండలాలు మహబూబ్‌నగర్‌లో ఉండటాన్ని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉండే విధంగా అధికారులను ఆదేశించారని, అదేవిధంగా గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మంజిల్లాలోనే ఉండేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను దూరంచేయాలని ఆయన కోరారు.

# అన్నదానం పవిత్రమైంది

### డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బాపూజీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పూజారులు దినకర శాస్త్రి, పార్థసారథిల ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంట్యాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 2500 మంది భవాని, అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నసంతర్పణ



చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ గురుస్వామి గొర్ల నరేష్, లక్ష్మీనారాయణ గురు భవాని, మల్లేష్ నాయుడు, ముగితే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ భీష్మ పితామహుడు అటల్‌జీ



కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో మాజీ ప్రధాని దివంగత అటల్ బీహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అటల్ బీహారీ వాజ్పేయి రాజకీయ భీష్మ పితామహుడు అని అన్నారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాల్వంచ పట్టణ, ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్ ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మనుపురి ప్రభాకర్, ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, పానిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, రాజేష్ నాయక్, పైడిపాటి రవీందర్, రంజిత్, రాపాక రమేష్, చిలుకూరి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## పోలీసుల అత్యుత్సాహం : సీఐటీయూ నాయకుల ఆరోపణ

కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త: సింగరేణి హెడ్డాఫీస్ వద్ద నేడు ఎన్నికల ప్రచారం సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ... సింగరేణి ఎన్నికల సందర్భంగా హెడ్డాఫీస్ బయట మాత్రమే ప్రచారం చేయాలని, లోనికి అనుమతి లేదని చెప్పిన సింగరేణి యాజమాన్యం, ఎన్నికల నిబంధనలు విరుద్ధంగా నేడు అధికార పార్టీకి తొత్తులుగా మారి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చిన సందర్భంగా హెడ్డాఫీస్‌లోనికి అనుమతించకపోవడంతో పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు సీఐటీయూ నాయకులను దూరంగా నెట్టివేశారు. ఐఎన్‌టీయూసీ మైకులు బయటికి రావాలని నినాదాలు చేస్తూ శాంతియుతంగా ఆందోళన నిర్వహించారు.



## శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతల వితరణ కార్యక్రమం



**కొడకండ్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్ బాబు మాట్లాడుతూ జనవరి 1వ తేదీనుంచి 15వ తేదీ వరకు రాయపరినత మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి శ్రీరామ పూజిత అక్షింతలను వితరణ చేయడం జరుగుతుందని, జనవరి 22 సోమవారం శుభదినాన అయోధ్య శ్రీరామ జన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో కింది అంతస్తులోని గర్భగుడిలో శ్రీబాల రాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ గావించబడుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో అపూర్వమైన ఆనందకరమైన వాతావరణం నెలకొని ఉందని, ఆరోజున మనంకూడా ప్రాణప్రతిష్ఠ శుభముహూర్త సమయానికి ముందే ఉదయం 11గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట మధ్య మనకు దగ్గరలోని ఏదైనా దేవాలయంలో చుట్టుపక్కల ఉన్న హిందూ బంధువులతో కలిసి భజన కీర్తనలు నిర్వహించాలని, టెలివిజన్ లేదా డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకుని శ్రీ బాలరాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని సామూహికంగా వీక్షిద్దాం అని తెలిపారు. కార్యక్రమంలో ఆలయంలోనే జరపాలని సకల దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఆలయంలో ఉన్న దేవీ దేవతల భజన, కీర్తన, పూజ, హారతి మొదలైనవి చేయాలన్నారు. తరువాత శ్రీరామ జయ రామ జయజయ రామ అనే విజయ మహామంత్రమును అందరు కలిసి సామూహికంగా 108సార్లు జపించాలన్నారు. వీటితోపాటు హనుమాన్ చాలీసా, సుందరకాండ, రామరక్షాస్తోత్రం వంటివి పారాయణం చేయవచ్చునని, మొత్తం వాతావరణాన్ని సాత్వికంగా, రామమయంగా మార్చాలన్నారు. ప్రాణప్రతిష్ఠ రోజున సాయంత్రం సూర్యాస్తమయం తరువాత దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ఇంటిముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలన్నారు. ఇంటిని విద్యుత్తు దీపాలతో అలంకరించాలన్నారు. విశ్వవ్యాప్తంగా కోట్లాది ఇళ్లలో దీపోత్సవ పండుగ జరగాలన్నారు. జనవరి 22తరువాత అనుకూలమైన సమయంలో కుటుంబ సమేతంగా భగవాన్ శ్రీబాలరాముని, నూతన మందిరంను దర్శించుకునేందుకు అయోధ్యకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.




## భక్తులతో పోటెత్తిన శ్రీ సోమేశ్వర ఆలయం



**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులతో సందడిగా మారింది. సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి వచినచన భక్తులు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న పరిశీలించారు.

## అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన రఘునాథపల్లి

**రఘునాథపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** అయ్యప్ప నామస్మరణతో రఘునాథపల్లి మండలకేంద్రం మార్మోగింది. సోమవారం జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్ ఆధ్వర్యంలో అయ్యప్ప విగ్రహం ఊరేగింపు నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివునికి ప్రీతిపాత్రమైన కార్తీకమాసంలో కఠిన నియమ నిష్టలతో అయ్యప్ప దీక్షలు చేపట్టడం జన్మజన్మల పుణ్యఫలం అని గురుస్వాములు అన్నారు. ఆధ్యాత్మిక చింతన స్వామివారి విగ్రహం ఊరేగింపు మహోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలపై అయ్యప్పస్వామి వారి కృప చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం జడ్పీటీసీ అజయ్ స్వగృహంలో స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలు గ్రామాల అయ్యప్పస్వాములు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**జనగామ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలలో సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాలలోని చర్చిలలో యేసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకుని కలర్‌ఫుల్ లైటింగ్‌తో అలంకరించి యేసుక్రీస్తు పశువుల పాకలో పుట్టిన చిత్రాలతో పాటు దేవదూతలు, యేసుక్రీస్తును చూడడానికి తూర్పుదేశం నుంచి వచ్చిన జ్ఞానుల చిత్రాలను భక్తులు తిలకించే విధంగా ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి ఒకరినొకరు ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా పేదవారికి నూతన దుస్తులను అందచేయడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యేసుప్రభువును కొలుస్తూ భక్తుల ఆరాధనలు, దైవభక్తిగీతాలు, కీర్తనలు అలరించాయి. ఈసందర్భంగా ఫాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరిస్తూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో మెలగాలని సందేశాన్ని అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేశారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో కుటుంబ సభ్యులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులమత ప్రాంతాలకు అతీతంగా క్రిస్మస్ పర్వదినం జరుపుకుంటామని, క్రీస్తు జీవన గమనం నేటికి అందరికి ఆచరణీయం అని, సాటి మనుషులపై ప్రేమ నిస్సహాయులపట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు, క్రీస్తు బోధనలు ఎప్పటికి మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయని, క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. యేసుకీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజున సంతోషంగా అహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే కడియంను కలిసిన సీపీఐ పార్టీ నాయకులు

**రఘునాథపల్లి, డిసెంబరు 25 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలుపొందిన సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మండల సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, ఉడుముల జయమ్మ, తోడి శ్రీనివాస్, కంబాల వెంకన్న, మడికంటి సోమయ్య, చిట్యాల ఉప్పలయ్య, జెనిగల అంజయ్య, బిరు నాగేష్, బాల్నే ఉదయ్, గొరిగె సోమయ్య, లింగాల రాములు, తుడి రేసుబాబు పాల్గొన్నారు.



## తరిగొప్పులలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :** తరిగొప్పుల మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాలు, పల్లెల్లోని చర్చిలలో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. యేసుప్రభువును కొలుస్తూ భక్తుల ఆరాధనలు, దైవభక్తిగీతాలు, కీర్తనలు అలరించాయి. ఈసందర్భంగా ఫాస్టర్ పీటర్ ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరిస్తూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని, ఆయన చేసిన హితబోధ ప్రపంచ మానవాళికి అనుసరణీయమని, అందరూ క్షమాగుణం, సేవాభావంతో మెలగాలని సందేశాన్ని అందిస్తూ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దేవదానం, సత్యానందం, నవీనన, జీవరత్నం, ప్రసాద్, మహిళలు, క్రీస్తు విశ్వాసకులు తదితరులు పాల్గొన్నారు.



## దూడల దాడిపై అటవీశాఖ అధికారుల జాగ్రత్తలు

**తరిగొప్పుల, డిసెంబరు 25 ప్రభాతవార్త :** మండలంలోని బర్రె దూడలను కొద్దిరోజులుగా రాత్రిళ్లు చంపివేస్తున్న గుర్తుతెలియని అడవి జంతువు దాడిపై అటవీశాఖ అధికారులు సోమవారం రైతులకు తగు సూచనలు, జాగ్రత్తలు తెలియచేశారు. ఈ సందర్భంగా జనగామ ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి సూచనమేరకు డీవైఆర్‌ఓ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ లేత బర్రెదూడలను లక్ష్యంగా చేసుకుని చంపివేస్తున్న అటవీ జంతువు దాడి విధానాన్ని చూస్తే అది హైనా తెలివిగల జంతువు అని, వలలో చిక్కే దాఖలాలు చాలా తక్కువ అని, మనుషులపై దాడిచేయదని, రైతులు లేత బర్రెదూడలను సాధ్యమైనంత వరకు ఇంటివద్ద కట్టివేయాలని, లేనిచో రాత్రిళ్లు టపాసులతో పెద్దశబ్ధం చేసినచో ఆయా పరిసర ప్రాంతం నుంచి పారిపోతుందని తగు సూచనలు చేశారు. ఒకవేళ దాడిచేసిదూడలను చంపివేసినచో వాటిని పశువైద్యాధికారులచే పోస్టుమార్టం నిర్వహించి గ్రామపంచాయతీ ద్వారా వాల్యుయేషన్ పత్రాలు, ఒక ఫోటో జతచేసి జనగామ రేంజ్ కార్యాలయంలో సమర్పించినట్లయితే ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీఓ శాలిని, రైతులు గొలుసుల అంజయ్య, రాములు, భూస రాజు తదితరులు పాల్గొన్నారు.



# తప్పకుండా హామీలు నెరవేర్చుతాం

**-మీ అమూల్యమైన ఓటు గడియారం గుర్తుకు వేయాలి**
**-ఆ రెండు యూనియన్లకు ఓటు వేస్తే బూడిదలో వేసినట్టే**
**-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 ః మీ అమూల్యమైన ఓటు గడియారం గుర్తుకు వేసి గెలిపించాలని ఇచ్చిన మాటప్రకారం తప్పకుండా హామీలు నెరవేర్చుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 గనిలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల శ్రేయస్సు కోసం ఐఎంటీయూసీ యూనియన్ గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చింది అన్ని రకాలుగా కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. మీ డిమాండ్లను ఖచ్చితంగా తీర్చుతానని క్యాబినెట్లో నేను ఉన్న ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని అన్నారు. ఆ రెండు యూనియన్ల టీబీజీకేఎస్, ఏఐటీయూసీలకు ఓట్లు వేయవద్దన్నారు. మాజీ ముఖ్యమంత్రి, గత ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు. హైకోర్టు ఎన్నికలు నిర్వహించాలని చెప్పేవృటికి నిర్వహించలేదని అన్నారు. కమ్యూనిస్టులు కలిసి పోటీ చేసేందుకు ఇష్టపడలేదన్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చేది లేదు సమస్యలు పరిష్కరించే పరిస్థితి లేద న్నారు. డబ్బులు ఇస్తేనే కారుణ్య నియామకాలు జరిగాయని ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ఒక్క రూపాయి ఖర్చులేకుండా కారుణ్య నియామకాలు అందజేయడం జరుగు తుంద న్నారు. ఎట్టి పరిస్థితిలో సింగరేణి సంస్థ ను ప్రైవేట్ పరం చేయనివ్వం అన్నారు. కొత్త మైన్స్ ప్రారంభించి మొదటి సంవత్సరంలోనే ఖాళీ ఉన్న ఉద్యోగాలు పూర్తిచేస్తామని అన్నారు. ఐఎన్టీయూసీ 6 గ్యారంటీలను తువా తప్పకుండా నెరవేర్చుతా మని అన్నారు. అనంతరం పినపాక శాసన సభ్యు లు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బాగుండాలని, సింగరేణి కార్మికులకు మంచి జరగాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు చరమగీతం పాడారని ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్టీయూసీని గెలిపించాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని 24 గంటలు అందుబాటులో ఉంటా అన్నారు. ఎప్పుడైనా తలుపు తట్టవ చ్చన ని కార్మికులను కట్టికిరెప్పలా కాపాడుకుంటా అని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కా రంకు ముందు ఉంటానని సంస్థ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన అన్నారు. ఈ సమా వేశంలో రాష్ట్ర ఐఎన్టీయూసీ కార్యదర్శి సి.త్యా గరాజన్, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, డాక్టర్ శంకర్‌నాయక్, వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంక టేశ్వరరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, సోమరాజు, రాజలింగం, పీరినాకి నవీన్, డాక్టర్ చందా సంతోష్‌కుమార్, పొలెబోయిన శ్రీవాణి, బట్ట విజయ్‌గాంధీ, కాటబోయిన నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## హమాలీల రేట్ల విషయమై యూనియన్ నాయకులు, వ్యాపారస్తుల చర్చలు సఫలం

పాల్వంచ, డిసెంబర్ 25 - (ప్రభాతవార్త): గత రెండు నెలల నుంచి హమాలీ రేట్ల విషయమై హమాలీ ట్రేడ్ యూనియన్ నాయకులకు వ్యాపారస్తులకు జరుగుతున్న చర్చలు ఈ రోజు సఫలీకృతం అయ్యాయి. ఈ రోజు నుంచి 2025 జూలై వరకు ఒప్పందంలో భాగంగా ఇప్పుడు ఉన్న రేట్లు 14 శాతం మరియు మూడు పర్సెంట్ బోనస్ మొత్తం టోటల్‌గా 17 శాతం పెంచడం జరిగిందని, ఈ చర్చల్లో చాంబర్‌ఆఫ్ కామర్స్ నుంచి మహిపతి రామలింగం, చాంబర్‌ఆఫ్ కామర్స్ బాధ్యులు పెండ్యాల కృష్ణ, చలువాది ప్రకాష్, దాసరి రాము, సీపీఐ నుంచి విశ్వనాథం, పూర్ణ, ఉప్పుశెట్టి రాహుల్, నాగేశ్వరరావు, పాషా, సీపీఎం పార్టీ నుంచి దొడ్డా రవి, మహిళా నాయకులు సత్య, టీఆర్ఎస్ నుంచి స్టోర్ చారీ, హమాలీ నాయకులు నుంచి నటరాజ్ సెంటర్ చేరాలు, శాస్త్రీ బొమ్మ సెంటర్ చేరాలు, భద్రాచలం రోడ్డు గట్టయ్య పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

పాల్వంచ, డిసెంబర్ 25 - (ప్రభాతవార్త):



సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా మణుగూరుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు స్వాగతం పలికారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

## టీబీజీకేఎస్ విజయాన్ని కాంక్షిస్తూ వనమా ప్రచారం

కొత్తగూడెం, డిసెంబర్ 25 - (ప్రభాతవార్త):



ఈ నెల 27వ తేదీన జరగబోయే సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కవిత ఆధ్వర్యంలో అనేకమైన హక్కులు సాధించుకోవడం జరిగిందని, గతంలో జాతీయ సంఘం నాయకులు హక్కులన్నీ హరించినా కూడా తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రావడంతో పోయిన డిపెండెంట్ ఉద్యోగాల ద్వారా 20 వేల ఉద్యోగాలు తిరిగి తీసుకొచ్చామన్నారు. ప్రతీ ఒక్క సింగరేణి కార్మికుడు బాణం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కాపు సీతాలక్ష్మీ, ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ చైర్మన్ దామోదర్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గడప రాజయ్య,మోరె రమేష్, భాస్కర్, అనుదీప్, నిమ్మల సాగర్‌లు పాల్గొన్నారు.



# పండుగలు మత సామరస్యానికి దోహదం

**- క్రైస్తవ జీవిత విధానం పవిత్రమైంది**
**- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, డిసెంబర్ 25 - (ప్రభాతవార్త): పండుగలు, ఉత్సవాలు మత సామరస్యంతో పాటు ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని పలు చర్చీలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజల్లో మమేకమయ్యే నాయకుడిగా తనను గుర్తించి గెలిపించిన క్రైస్తవ కుటుంబాలకు నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, ఎలాంటి అవసరతలు ఇచ్చిన తన తలుపు తట్టాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంకంటే రెట్టింపు ఉత్సాహంతో తన కర్తవ్యం, నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పద్మ, వినయ్, పద్మారావులు పాల్గొన్నారు.

# ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాం



**-బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి**
**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 ః గత సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చామని బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా మైన్స్, డిపార్టుమెంట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని అన్నారు. మహిళ ఉద్యోగులు టీబీజీకేఎస్‌వైపే ఉన్నారని ఇప్పటికే టీబీజీకేఎస్‌ను గెలిపించేదుకు ఏరియాలో కార్మికులు డిసైడ్ అయ్యారని అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కార్మికుల పక్షాన నిలిచి అనేక హక్కులు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, వర్మ, సీహెచ్ అశోక్, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గుగనులపై మంత్రి పొంగులేటి ప్రచారం

కొత్తగూడెం, డిసెంబర్ 25 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియాలో బుధవారం జరగబోయే యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పీవీకే5 షాఫ్ట్, జీఎం ఆఫీస్, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీహెచ్‌పీలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రచార చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా ఆరు గ్యారెంటీలు ప్రకటించారు. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులు ప్రారంభించి నిరుద్యోగ ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను అడ్డుకోవడం, సింగరేణి ఉద్యోగులందరికీ సొంతింటి కల 250 గజాలు ఇంటి స్థలం, రూ.20 లక్షలు వడ్డీలేని రుణం ఇప్పిస్తామన్నారు. ఈ



ప్రచారంలో త్యాగరాజన్, కనకరాజు, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన ప్రభుత్వ డ్రైవర్‌ల సంఘం నాయకులు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో.ఆపరేషన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలను మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఎం.డీ.అబ్దుల్‌హకీం, టీ.వంతులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బాబురావు, ముఖ్య సలహాదారులు ఎస్.హరినాథ్‌బాబు, మాజీ రాష్ట్ర



అధ్యక్షుడు జీ.రాములు, ఎస్కే అఫ్జల్‌పాషా, ఎస్కే జానిమియా, ప్రసాద్, అబ్రహం, వీరారెడ్డి, ఉపాధ్యక్షులు -1, ఎం.డీ.రఫీ, ఎస్టీ యాకూబ్, ఉస్మాన్ అలీ, అజ్మీరా శంకర్, ఎం.డీ.ఉస్మాన్, ఎం.డీ.హాసన్, షేక్ రహీం, తదితరులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.




## మంత్రి తుమ్మలను కలిసిన దివ్యాంగుల సంఘం అధ్యక్షులు

ఖమ్మం, డిసెంబర్ 25, ప్రభాతవార్త :



క్రిస్మస్ సెలబ్రేషన్స్ ను పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగుల ఉద్యోగాలకు నోటిఫికేషన్ రిలీజ్ చేయాలనీ, దివ్యాంగుల భవనం ఏర్పాటు చేస్తూ అర్హులైన ప్రతి దివ్యాంగులకు ఇండ్లు ఇప్పించాలని, దివ్యాంగుల బంధు ఇవ్వాలని, దివ్యాంగులకు బస్సులలో ఉచిత ప్రయాణం, 3చక్రాల మోటార్ సైకిల్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ సభ్యులు సురేష్, చెరుకుపల్లి శ్రీను, నూకపోగు కోటి, నాగేశ్వరరావు, షేక్ జానీ, ఇతర దివ్యాంగ మిత్రులు పాల్గొన్నారు.

## బీజాపూర్‌లో మందుపాతర వెలికితీత

**-నిర్వీర్యం చేసిన డిఆర్‌జి పోలీసులు**

చర్ల ప్రభాతవార్త:



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పరిధి లోని పలనార్ కాన్వంపు చెర్పాల్ రహదా రిలో ముంద పాతరలు ఏమ న్నా అమర్చారా అన్న అనుమానంతో డిఆర్‌జి పోలీసులు బాంబ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపడుతుండగా మందుపాతరను గుర్తించారు. ప్రధాన రహదారి రోడ్‌కి ఇరువైపులా టైర్ గుర్తులపై ఈఐడి బాంబులను మావోయిస్టులు అమ ర్చారు. మావోలు అమర్చిన మందుపాతరలు సుమారు ఒక్కొక్కటి ఐదు కిలోలు ఉంటుందని పోలీసు తెలి పారు. మావోయిస్టులు అమర్చిన మందుపాతరను డిఆర్‌జి పోలీసులు నిర్వీర్యం చేసారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ప్రాంతంలో నిత్యం ప్రత్యేక పోలీసు బలగాలు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని బీజాపూర్ పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

## గంగపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**-ఆవిష్కరించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

ఖమ్మం నగర గంపుత్ర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సోమవారం ఉదయం ఖమ్మంలోని తన క్యాంప్ ఆఫీస్ నందు ఆవిష్కరించారు. గంగా పుత్రులు అందరూ ఈ నూతన సంవత్సరంలో సుఖ శాంతులతో, సంతోషాలతో అభివృద్ధి చెంది అందరు కూడా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పట్టణ అధ్యక్షులు గుంటి సత్యనారాయణ, ఖమ్మం పట్టణ కార్యదర్శులు సింగు శ్రీనివాసరావు, ఖమ్మం పట్టణ ట్రెజరర్ నరుగుల రవికుమార్, శ్రీనివాస్ నగర అధ్యక్షులు చింతల మల్లేశం, బోర్ల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పెద్దపెల్లి దుర్గేష్, తవుడబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలతో సమస్యలు పరిష్కారం కావు

**-అసెంబ్లీ ఎన్నికల వరకు సింగరేణిలో ఐఎన్‌టీయూసీ ఊసే లేదు**

**-ఏఐటీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :



మంత్రులు, ఎమ్మెల్యేలతో సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం కావని, అసెంబ్లీ ఎన్నికల వరకు సింగరేణిలో ఐఎన్‌టీయూసీ ఊసే లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా కేపీహెచ్‌పీ, పీకేఓసీ-2 గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ ఎర్రజెండా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిపోవడం వల్లే బీఆర్ఎస్ పార్టీకి కోల్ బెల్ట్ ప్రాంతాల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పారు అన్నారు. ఎన్నికలు వద్దని ఆర్ఎల్సీ వద్దకు, కోర్టు ముందరకు వెళ్లిన అన్ని సంఘాలు నేడు ఏఐటీయూసీ పోరాట ఫలితంగా వచ్చిన ఎన్నికల్లో కార్మికులకు మాయమాటలు చెబుతూ మభ్యపెడుతున్నాయని అన్నారు. సర్కారు సంఘాలు ఉంటే సమస్యలు పరిష్కారం కావని ప్రశ్నించే సంఘాలు ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు వై.రాంగోపాల్, బొల్లోజు అయోధ్య చారి, మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, శ్రీనివాసరావు, సురేందర్, సుభానీ, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, కుటుంబరావు, రవి, సాయిప్రకాష్‌చారి, రవికుమార్, రాజశేఖర్, శరత్, గణపతి, శంకర్‌రావు, శివ, వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి, షకీల్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య యాదవ్‌కు ఘన సన్మానం

**-కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో కాలినడకన శ్రీశైలం వెళ్లిన ఆర్టీసీ డ్రైవర్ వీర లింగయ్య**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కావాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కాలినడకతో శ్రీశైలం భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకుని తన మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్న ఆర్టీసీ డ్రైవర్ మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన విజయవంతంగా వెళ్లి మొక్కు తీర్చుకున్న ఆర్టీసీ ఖమ్మం డిపో డ్రైవర్ కాలసాని వీర లింగయ్య యాదవ్‌ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) డిపో, రీజియన్ కమిటీల ఆధ్వర్యంలో పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సోమవారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్‌వి



రామయ్య స్మారక భవనంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టాఫ్ అండర్ వర్కర్స్ ఫెడరేషన్ రీజినల్ డిపో కమిటీల నాయకులు, కార్యకర్తలు వీర లింగయ్య యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రీజినల్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగిస్తూ వీర లింగయ్య యాదవ్ కోరుకున్న మొక్కు ఆర్టీసీ కార్మికుల అందరి అభిప్రాయమని, కావున నూతన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత వీర లింగయ్య యాదవ్ ప్రసంగిస్తూ, ఆర్టీసీ కార్మికుడిగా నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించబడాలని మొక్కు తీర్చుకున్న నన్ను అభినందించిన ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీలో 2014కు పూర్వం ఉన్న పని పరిస్థితులు ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నానని, ఈ రాష్ట్రంలో ప్రభుత్వం మారి పరిష్కారం అవుతాయని బలంగా భావించానన్నారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంలో రేవంత్ రెడ్డి సమ్మె చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులకు బాసటగా నిలిచారని, నూతన ప్రభుత్వ ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికులకు మంచి రోజులు రానున్నాయని, తన ఆకాంక్షను తెలియజేస్తూ తను మొక్కుకున్న మొక్కుని తీర్చుకున్నారని తెలిపారు. కార్యక్రమ అధ్యక్షులు ఖమ్మం డిపో కార్యదర్శి గుండు మాధవరావు ప్రసంగిస్తూ, ఖమ్మం అర్బన్ మండలం వి.వెంకటయ్య పాలెం గ్రామానికి చెందిన కాలసాని వీర లింగయ్య యాదవ్ పట్టుదలతో తన మొక్కును తీర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, మిర్యాల వెంకటేశ్వర్లు, నెల్లూరి భాస్కర్, బుగ్గవీటి లింగమూర్తి, డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

## మణుగూరులో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :** మణుగూరు మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా పీవీ కాలనీ సెంట్‌పాల్స్, అశోక్‌నగర్‌లోని సెంట్ జాన్స్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలను విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీలతో అందంగా అలంకరించారు. పలు ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించేలా బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆయా చర్చిల్లో పలు ప్రార్థనా గీతాలు ఆలపించగా చిన్నారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చిల ఫాస్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

## గడియారం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## మణుగూరు ఏరియాలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :** సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలోని పలు గనులు, డిపార్టుమెంట్లలో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ రక్షణకు, కార్మికుల సంక్షేమం కోసం గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టీయూసీని గెలిపించాలన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. మీకు ఏ కష్టం వచ్చిన మీ కుటుంబంలో సభ్యుడిలా ఉంటానని కార్మికుల సమస్యల పరిష్కారం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం ముందుండి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు వెలగపల్లి జాన్, సామా శ్రీనివాసరెడ్డి, బానోతు కృష్ణ, జీవరత్నం, బి.వెంకటేశ్వర్లు, కేవీ రావు, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## మంత్రి పొంగులేటికి ఇఫ్టూ నాయకుల వినతి



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :** సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మణుగూరు ఏరియా ఇఫ్టూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషా, మంగీలాల్, సామా శ్రీనివాసరెడ్డి, కృష్ణంరాజు, గట్టయ్య, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, గురు మూర్తి, శివరామకృష్ణ, నాగేశ్వరరావు, రవి, ప్రసాద్, సీత, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:**

లోకరక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటున్న క్రిస్మస్ వేడుకలలో భాగంగా సోమవారం ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మండల నాయకులు క్రైస్తవ మతస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను పరస్కరించుకొని ఇల్లందు పట్టణ ప్రసిడెంట్ దొడ్డ డానియల్ తన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్యను కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో కలిసి వారి కుటుంబానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# అన్ని హక్కులు కాపాడుతాం

## నక్షత్ర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :** నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్ని హక్కులు కాపాడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య అన్నారు. ఆయన మణుగూరు ఏరియా జీఎం ఆఫీసు గెస్ట్‌హౌజ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గం అంతా ఈ సారి ఎన్నికల్లో ఏఐటీయూసీ ఎర్రజెండా ఎగురవేయాలని సిద్ధమై ఉన్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు మేలు చేసేలా పని చేస్తామని అన్నారు. కంపెనీ కాపాడుకుంటూ కార్మికుల హక్కులను రక్షించుకుంటామని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఓట్ల కోసం మైన్స్‌పైకి వస్తున్నారని అన్నారు. మాట తప్పిన మంత్రులు, ఎమ్మెల్యేలను కార్మికుల సమస్యలను పరిష్కరించలేరని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు వై.రాంగోపాల్, బొల్లోజు అయోధ్య చారి, మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**పినపాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రార్థనలతో మండల వ్యాప్తంగా చర్చిలన్నీ కళకళలాడాయి. సోమవారం ఉదయం నుంచే చర్చిల్లో సందడి మొదలైంది. క్రైస్తవ సోదరులు అనేక చోట్ల సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల సందర్భంగా శాంతి, సందేశం వినిపించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన భక్తి గీతాలు అలరించాయి. సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా జానంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పొనుగోటి చందర్‌రావు, కట్టం సాయి, జర్పుల రాము గ్రామంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు.

# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## సిఐ శివప్రసాద్

**పినపాక, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



విశ్వ మానవవాళికి ప్రేమను, కరుణను పంచిన ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ జరుపుకునే క్రైస్తవ సోదరులకు ఏడూళ్లబయ్యారం సిఐ శివ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సహోదరత్వానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. ఏసు శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రవచానికి చాటారన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు మండల ప్రజలందరికీ లభించాయని ఆయన ఆకాంక్షించారు.

# లోక్‌అదాత్‌ను సద్వినియోగం చేసుకోండి

**పోచమ్మ మైదాన్, డిసెంబర్ 25, ప్రభాత వార్త**

రాజీమార్గమే రాజమార్గమని ఏడూళ్ల బయ్యారం సిఐ కె.శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ.బయ్యారం, కరకగూడెం పోలీసు స్టేషన్ పరిధిలోని పలు వివాద కేసులకు సంబంధించి మణుగూరు కోర్టులో డిసెంబర్ 30న నిర్వహించనున్న మహాలోక్ అదాలత్‌ను వాదులు, ప్రతివాదులు కోర్టుకు హాజరైనట్లయితే కేసును పూర్తిగా వారి ఇరువురి పరస్పర అంగీకారంతో రద్దు చేస్తారన్నారు. ప్రమాదాల కేసులు, భూతగాదాలు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, దొంగతనం కేసులను లోక్ అదాలత్‌తో రాజీ చేసుకోవాలని సూచించారు. కేసుల రాజీ కోసం ఫిర్యాదుదారుడు, నిందితులు తమ ఆధార్ కార్డు తీసుకుని కోర్టుకు రావాల్సి ఉంటుందన్నారు. వివరాలకు స్థానిక పోలీసు స్టేషన్‌లో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## ఇరుముడి కట్టిన మాజీ ఎమ్మెల్యే



*మహబూబాబాద్,డిసెంబర్25,ప్రభాతవార్త*

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, కుమారుడు సూర్యచంద్ర, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిలు గత కొన్ని రోజుల క్రితం అయ్యప్ప మాలాధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా అనేక పూజా కార్యక్రమాలతో పాటు బిక్ష కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. ఎంతో పవిత్రంగా అయ్యప్పస్వామి పూజలు చేసుకొని సోమవారం స్థానిక అయ్యప్ప ఆలయంలో ఇరుముడి కట్టుకున్నారు. ఇరుముడి కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, పార్టీ శ్రేణులు, బంధువులు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన నెహ్రూనాయక్



*కురవి,డిసెంబర్25,ప్రభాతవార్త*

మహబూబాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన డాక్టర్ మురళినాయక్‌ను సోమవారం డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మాలోతు నెహ్రూనాయక్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మాలోతు భూపాల్‌సింగ్, గుగులోతు లాలునాయక్, డోర్నకల్ మండల అధ్యక్షుడు జగదీష్, ఉపేందర్‌గౌడ్, బిక్షపతి, నగేష్, నవీన్, తరుణ్, విజయ్ ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



*మరిపెడ,డిసెంబర్25,ప్రభాతవార్త*

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం అబ్బాయిపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు యుగంధర్‌రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కావెండ్ల వెంకన్న, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు జినక సైదులు, రామ్మూర్తి, జినక రామ్మూర్తి, సుందర్, సోమయ్య, తీగల యాకన్న, రాములు, రాగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఆధార్‌కేంద్ర్రాలను ఏర్పాటు చేయాలి

*గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని 20గ్రామపంచాయితీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅదనపు ఆధారు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులను సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈనెల28 నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించి సంక్షేమపథకాలు అందించడానికి శ్రీకారం చుట్టనున్న నేపద్యంలో ఆధార్ తప్పనిసరి ఉన్నందున అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం, ఉమ్మడి జిల్లా పేరుతోనే ఉన్నందున అప్‌డేట్ కోసం వేలాదిమంది మార్చుకోవాల్సి ఉన్నందున అదనపు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## కార్మికుల సమస్యల పై పోరాడేది కమ్యూనిస్టు సంఘాలే : ఎస్వీ



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్25, ప్రభాతవార్త:*

ఏ సంస్థలోనైన కార్మికుల సమస్యపై పోరాటం చేసే సత్తా కమ్యూనిస్టు సంఘాలకు మాత్రమే ఉందని అందులో కార్మికు సంక్షేమం కోసంనిజాయితీగా పోరాటం చేసే సంఘం ఇఫ్టూ ఒక్కటే అని ఎస్వీ రాష్ట్ర నాయకుడు సాదినేని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఇల్లందు సీఎస్‌పీ, ఎస్ఎన్‌పీసీ, వర్క్‌షాప్‌లలో నిర్వహించిన కార్మికసంఘం ఎన్నికల ప్రచార కార్యాక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ, కార్మిక సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం అనేక సంవత్సరాలుగా ఇఫ్టూ అనుబంధ గోదావరిలో బొగ్గగని కార్మిక సంఘం అన్నారు. దీని దృష్ట్యా మరో రెండు రోజుల్లో సింగరేణిలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇఫ్టు అనుబంధ కార్మిక సంఘాన్ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో అ సంఘం నాయకులు బయ్య వర ప్రసాద్, డీ ప్రసాద్, తుపాకుల నాగేశ్వరరావు, రాంసింగ్, సారంగపాణి, నారటి వెంకన్న, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

*ఇల్లందు,అర్బన్,డిసెంబర్25, ప్రభాతవార్త:*

రేపు ఇల్లందు ఏరియాలో నిర్వహించే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సంస్థ సోమవారం ఓ ప్రకటనంలో పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా పరిధిలో మొత్తం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్‌లో పాల్గొనే కార్మికులకుఏలాంటి ఇబ్బంది కలగకుండ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు 24 ఏరియా కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసు సహకారంతో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:*



ఎద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రతికా ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఏపిఎస్ విధానాన్ని పునరుద్దించాలని, 317జీఓ బాధితులకు న్యాయం చేయాలని, పిఆర్‌సి కమిటిని వేసి జూలై1నుండి అమలు చేస్తు ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. బదిలీలు, పదోన్నతులు, నియామకాలను చేపట్టాలని, సమానపనికి సమానవేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, సిఎం హామీమేరకు 5570 పిఎస్‌హెచ్‌ఎం పోస్టులను వెంటనే మంజూరు చేస్తూ నోటిఫికేషన్ ద్వారా భర్తిచేయాలని కోరారు. భాషాపండితులు, పిఈటిలకు పదోన్నతులు కల్పించాలని, జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని, స్పెషల్ టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంటు ఇవ్వాలి, ట్రెజరరీలో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్న బిల్లును తక్షణమే విడుదల చేయాలని, ఏజన్సిఏరియాలోని ఖాళీపోస్టులను గిరిజనుల ద్వారా భర్తి చేయాలని ఆయన కోరారు.

## రామస్వామి ఆశయాలను కొనసాగించాలి

*కురవి,డిసెంబర్25,ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమరయెధుడు పొతుగంటి రామస్వామి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయెధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపర్తి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నేరడలో రామస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఈ ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజలతో మమేకమై తన మరణాంతరం తన భౌతికకాయాన్ని మెడికల్ కాలేజికి ఇవ్వడం వెనుక త్యాగం, ముందుచూపు ఉందన్నారు. రామస్వామి మెరుగైన సమాజంవైపు పయనించి వాటి మంచి చెడులను విశ్లేశించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డాడని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రతినిధి సింగు రమేష్, నాయకులు చిలుకపల్లి ముత్తులింగం, నామ పద్మాకర్, ముత్తయ్యచారి, మదనాచారి, రామస్వామి కుటుంబ సభ్యులు జానాబాయి, కృష్ణ చైతన్యలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



*గుండాల, డిసెంబరు 25 ప్రభాతవార్త :*

మండలంలో సోమవారం చెర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘణాంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్దనలు ఫాదర్‌లు నిర్వహించారు. విశ్వమానవాళికి ప్రేమను, కఋణను పంచిన క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీ మణులకు పలువురు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను పునస్కరించుకొని శనివారం నుండే పండుగ వేడుకలను క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి అత్యంత భక్తి శ్రద్దలతో పండుగ వేడుకలను తమ కుటుంబ సభ్యులు, స్నేంహితులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యల పై పొంగులేటికి వినతి పత్రం



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్25, ప్రబాతవార్త:*

సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలిని కోరుతు ఇఫ్టు అనుబంధ కార్మిక సంఘంరాష్ట్ర నాయకుడు యాకుబ్‌షావలి అధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతి ప్రతాన్ని అందజేశారు. సోమవారం ఇల్లందుజేకే5 ఓసీలో నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచార కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగ అయనను కలిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలగురించి అయనకు వివరించారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులను పర్మినేంట్ చేస్తానని అనేక సందర్భాల్లో వెల్లడించారన్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారి విన్నపానికి స్పందించిన అయన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## మంత్రి తుమ్మలని కలిసిన ఇల్లందు నాయకులు



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్25, ప్రబాతవార్త:*

రాష్టంతో పాటు ఇల్లందులో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మున్సిలప్ మాజీ వైఎస్ చైర్మన్ పులిగండ్ల మాధవ్‌రావు కోరారు. సోమవారం అయను మర్యాదపూర్వకంగ కలిసిన అయన బృందం పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఇల్లందు వ్యవసాయ సాగు పరిస్థితితులను అయనకు వివరించారు.

# మండలంలో క్రైస్తవుల సంబురాలు

## సియోను మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్‌మస్ సంబురాలు మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతీ గ్రామంలో గల క్రైస్తవ ప్రార్ధనా మందిరాలలో ఈ సంబురాలు ప్రత్యేకతను చాటుకున్నాయి. ప్రార్థనా మందిరాలను రంగు కాగితాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి, బర్తడే కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు. మండల పరిదిలోని అశ్వారావుపేటలోని పలు ప్రార్థనా మందిరాలతో



పాటు అల్లిగూడెంలోని సియోను ప్రార్ధనామందిరంలో సంఘు కాపరి సియోన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు. పెద్దల చేతుల మీదుగా కేక్ కట్‌చేసి పంచారు. కొవ్వొత్తుల వెలుగులో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏసుప్రభు చూపినటువంటి ప్రేమ మార్గాన్ని



కరుణ మానవాళి మనుగడకు పునాది అని ఆయన అనుసరించినటువంటి మార్గంలో ప్రతీ ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చు కోవాలని అన్నారు. అనంతరం సంఘుస్థులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పాస్టర్‌లు నడ్డి దేవదాస్, నెహ్రూ, నంద్రు రమేష్, కీర్తిబాబు, సంఘుస్థులు, గ్రామ పెద్దలు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్‌ఐ చర్చిలో క్రిస్‌మస్ వేడుకలు

అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల సిఎస్‌ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చర్చి పాస్టర్ దేవదానం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి క్రిస్‌మస్ కేక్‌ను కట్ చేశారు. కాగా క్రిస్‌మస్ పురష్కరించుకొని చర్చిని విద్యుత్ దీపాలతో





శోభాయమానంగా అలంకరించారు. శాంటాక్లాజ్, క్రిస్‌మస్ ట్రిని ఆకర్షణీయంగా అలంక రిం చారు. హ్యాపి క్రిస్‌మస్ మేరీ క్రిస్‌మస్ అంటూ ప్రత్యేక గీతాలను ఆలపించి ప్రార్ధనలు చేశారు. సంఘ స్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపి ఒకరి నొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నర్సరీలకు అనువైన ప్రాంతం దమ్మపేట మండలం

## నర్సరీలతో వేలాది మందికి ఉపాధి

దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త:

మండలంలోని భూములు నర్సరీలకు అనువైన ప్రాంతంగా ప్రసిద్ధి గాంచిది. దీనిపై ఈ ప్రాంతంలో సుమారు వందల కొద్ది నర్సరీలు వేల ఎకరాలలో ఏర్పాటు ఏసుకొని నర్సరీల యజమానులు సాగు చేస్తున్నారు. ఈ నర్సరీలకు మొక్కలు పెంపకం అవసరం కనుక, మొక్కలకు కావాల్సిన ఎర్రబట్టి, ఎదురు బద్దలతో పాటు





మొక్క అంటు కట్టిన దగ్గర నుండి మొక్కలు అమ్ముడు పోయేంత వరకు మొక్కలు చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అ సవరం ఉంది. దీంతో నర్సరీల యజమానులు కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. మొక్కల పెంపకంతో వేల మంది నిరుపేదలకు నిత్యం ఉపాధి దొరుకుతుంది. నర్సరీలలో సపోట, మామిడి, జీడి, జామ, కొబ్బరి మొక్కలవంటివి పెంచుతారు. ఒకొక్క నర్సరీలో 10 నుండి 100 మంది కూలీల వరకు పని చేస్తుంటారు. ఈ పెంచిన మొక్కలను ఇతర రాష్ట్రాల నుండి రైతులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. రైతుకు కావాల్సిన మొక్కను బట్టి రేట్లు నిర్ధారిస్తారు. నర్సరీల వ్యాపారంతో ప్రభుత్వానికి జిఎస్టి ద్వారా కోట్లలో ఆధాయం సమకూరుతుంది. ఈ మధ్య కాలంలో నర్సరీల యజమానులు తమ వ్యవసాయ రైతులుగా గుర్తించి వుచిత కరెంటు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న నర్సరీలు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారా అంటే లేదనే చెప్ప వచ్చు. ఈ ఒక్క నర్సరీ వ్యాపారులు కూడా ప్రభుత్వానికి జిఎస్టీ



చెల్లిస్తున్నారా అంటే ప్రశ్నార్ధకమే ?

## ఏఐటియుసిని గెలిపించి సింగరేణిని రక్షించుకుందాం

సత్తుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా ఈనెల 27న జరగనున్న గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఏఐటియుసిని గెలిపించుకోవడానికి సిఇఐ నాయకులు ఓపెన్ కాస్టు గనులలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. సింగరేణిలో కార్మికులు దీర్ఘకాలింగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి హక్కులను కాపాడటమే కాకుండా సింగరేణి పరిరక్షించడం ఒక్క ఏఐటియుసి సంఘానికే దక్కుతుందని బుధవారం జరిగే ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిపిఐ నాయకులు ఎ స్‌కె. సాబీర్‌పాషా, సింగ్ నర్సింహరావు, దండు ఆదినారాయణలు, ఏఐటియుసి నాయకులు సముద్రాల సుధాకర్, ధార భీమయ్య, భరణిల ఆధ్వర్యంలో సోమవారం జేవీఆర్, కిష్టారం, సమంతా గేటు మీటింగ్‌లలో కార్మికులకు పిలుపునిచ్చారు. గత 82 సంవత్సరాలుగా సింగరేణి కార్మికుల సమస్యలపై



అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల పక్షపాతిగా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు నక్షత్రంగుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి. వీరస్వామి, ఫిట్ సెక్రటరీ ప్రసాద్,




## చీరలు పంపిణీ చేసిన కారం శ్రీరాములు



దమ్మపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త

దమ్మపేట మండల వ్యాప్తంగా క్రిస్‌మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రార్థనామందిరాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్‌లు నిర్వహించారు. మండల పరిధిలోని గురవాయిగూడెంచ ర్చిలో ఫాదర్, సంఘ సేవకుల ఆహ్వానం మేరకు గిరిజన పెద్దలు కారం శ్రీరాములు చేతుల మీదుగా పేద వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన దైవగ్రంధాలు శాంతిని చూపిస్తున్నాయని, ప్రజలంతా సమానత్వ ధోరణి కలిగి అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, నర్సింహారావు, మహేష్, బాబూరావు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం కాలనీ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జరుపుకునే క్రిస్‌మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ క్రిస్‌మస్ వేడుకల్లో పాల్గొని చర్చిలోని వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ శాంతికి చిహ్నం ఏసుప్రభువు అని, ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. కావున ఆయన సూచించిన మార్గంలో నడిచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు.

## వాజ్‌పేయి 99వ జయంతి



దమ్మపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి 99వ జయంతి వేడుకను భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు దార నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రంమలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి ప్రధానిగా చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ప్రతీ పదేవారికి సంక్షేమ పథకాలు అందేటట్లు అంత్యోదయ పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, దళిత మోర్చ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, చిలక నర్సింహారావు, సత్యనారాయణ, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు ఇచ్చిన ప్రభు ఏసు బోధనలు

## ఏసు బోధనలే ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలు

**కారేపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** సమాజంలో ప్రభు బోధనల ద్వారా ఇక మార్పులు వచ్చాయని నేడు ప్రపంచ మానవవాళికి ఏసు సందేశాలే మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయిన ఏజీ సీఎం పాస్టర్ ఎం ఏలియా సోమవారం పేర్కొన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో గల ఏజీ సీఎం చర్చిలో



ఏసుక్రీస్తు పుట్టినరోజు అయిన క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించడంతో పాటు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. నిరుపేద



కుటుంబాలకు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం ఏలియా మాట్లాడుతూ.... బాల్యం నుండే ఆధ్యాత్మిక చింతన అలవర్చుకొన్న ఏసు క్రీస్తు సమాజంలో అణగదొక్క బడినవారిని అక్కున చేర్చుకున్నారన్నారు. సంఘ సంస్కర్తగా అప్పటి సమాజంలో మంచి మార్పు తీసుకురావడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. రాజ్యాంగం వంటి యూదుల పాత నిభందన ధర్మశాస్త్రాన్ని సులభతరం చేసి కొత్త నిబంధనగా బోధించినట్లు తెలిపారు. యేసుక్రీస్తు ఆధ్యాత్మిక బోధనలకు పలు యూదులు, మరికొన్ని కులాల వారు ప్రభావితులయ్యారు. సంవత్సరాల క్రితం భూమిపై ఉన్న మనుష్యులను రక్షించడానికి మానవులలో క్షమాగుణం పెంపొందించడానికి భువి నుండి దివికి వచ్చిన ఏసు పుట్టిన రోజును క్రిస్మస్‌గా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఏసు కరుణామయుడుగా మారి తన కరుణా కటాక్షాలతో ఈ ప్రపంచానికి కాంతిని ప్రసరించడానికి తన రక్తాన్ని శిలువ పై నవ్వుతూ చిందించిన మహోన్నత మానవతా మూర్తి అన్నారు. జీసస్ పేరు స్మరించిన వారి హృదయాలలో గూడుకట్టుకుపోయిన పాపాలు నాశనమైపోవడమే ప్రపంచ మానవాళికి ఆయన చూపిన మార్గదర్శకాలు అజరామరం అనిర్వచనీయమైవని పేర్కొన్నారు. అనంతరం



అన్నదాన కార్యక్రమాన్ని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర్, నరేష్‌నాయక్,లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం కాపరి పాస్టర్ జాన్ వెల్సిన్, పాస్టర్ సత్యపాల్, పాస్టర్ సైమన్, పాస్టర్ థామస్, పాస్టర్‌ఐజాక్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

## ప్రేమ,శాంతి,సమాధానంతో జీవించాలి

## భారీ కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ

**కామేపల్లి, ప్రభాతవార్త:** లోకరక్షకుడైన ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో సోమవారం క్రిస్మస్ పండుగను సాం ప్రదాయబ ద్ధంగా భక్తిశ్రద్దలతో కన్నులపండుగగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు వేకువజామునుండే భారీగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కారే పల్లి ఆర్‌సిఎం చర్చి విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ విశిష్టతను వివరించారు.జీసస్ సందేశాన్ని చాటి చెప్పారు.జీసస్ సందేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని,ప్రతి ఒక్కరు ప్రేమ, శాంతి, సమాధానం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కోరారు.తొలుత క్రిస్మస్ వేడుకలను ప్రత్యేక ప్రాధాన్యత రెట్టింపుదశలో నిర్వహించారు. చర్చిలో అవసరమైన సదుపాయాల కల్పనకు చేయూత నిచ్చిన చిలుముల ఆనందరావు



భాగ్యమ్మ దంపతులను,సర్పంచ్ అజ్మీర అర్జున్,చిప్పలపల్లి రఘుపతి ఉమాదేవి దంపతులను,ముచ్చర్లకుచెందిన తడికమళ్ల బాబు,కామేపల్లికి చెందిన శీలపాక బాబు కుటుంబీకులను క్రైస్తవ సోదరులు,సంఘస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి దాతృత్వాన్ని కొనియాడారు. శేషయ్య,ఆనందం, చిలుముల క్రాంతికుమార్, రాకేష్, చిప్పలపల్లి పుల్లయ్య,చిలుముల సర్వయ్య ,రమేష్, మార్కపూడి రాంబాబు,శీలపాక మహేష్,ఇలవరపు రాంబాబు,రాఘవులు,శీలపాక రాందాస్,బుట్టి ప్రభాకర్,బుట్టి గోపి, నాగరాజు, చిలుముల గణేష్, వీరబాబు,శ్రీకాంత్,చిప్పలపల్లి వెంకటేశ్వర్లు,నలగాటి వీరయ్య, మార్కు,ప్రవీణ్, మాగంటి సందీప్,భిక్షం,మంగతాయి, సునీత, రాణి, కె.వెంకటేశ్వర్లు,సుజాత, చిలుముల ఉపేంద్రమ్మ, సిహెచ్ రీనా, సిహెచ్ స్వరూప,కనకం సురేష్,ఉస్సేన్,మాగంటి నాగమణి,ఎన్.మాధవి,నాగలక్ష్మీ,కుర్రం రాంబాయమ్మ,మేదర లక్ష్మీ,నాగమణి,తేలూరి కురవమ్మ,సైదమ్మ,శీలపాక వరుణ్ పాల్గొన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.జోగ్గూడెం హోలీ ప్రేయర్ చర్చిలో పాస్టర్ జాన్సన్ ఆధ్వర్యంలో



ప్రార్థనతో కేక్ కట్‌చేసి ప్రారంభించారు.జీసస్ క్రిస్మస్ గీతాలతో చర్చి మారు మోగి పోయింది.గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకల



ఈ కార్యక్రమంలో పంతులు శీలపాక వీరభద్రం,శీలపాక వెంకటయ్య,శీలపాక



క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మం జిల్లాలో కలపాలి

**గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ అసంబద్దంగా నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా ఇక్కడి మండలాల ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండా మహబూబాబాద్ జిల్లాలో కలిపిన గార్ల, బయ్యారం మండలాలను తిరిగి ఖమ్మం జిల్లాలోనే కలపాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో యేండ్ల తరబడి నుండి గార్ల, బయ్యారం మండలాలు ఖమ్మం జిల్లాతో ఒక విశిష్టమైన అనుబంధం ఉందన్నారు. గతంలో తెలంగాణ జెఏసి చైర్మన్‌గా, మహబూబాబాద్ జిల్లా జెఏసి కో-చైర్మన్‌గా మండలాలను ఖమ్మం జిల్లాలోనే కొనసాగించాలని ఆనాటి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరంగా ఇల్లందులోను జిల్లా భద్రాద్రి కొత్తగూడెం కాగా జిల్లా పరంగా మహబూబాబాద్‌లోను ఉండటం మండలాల ప్రజలకు మానసిక ఖమ్మం జిల్లాకనే ఉండాలని ఉందన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని కొన్నివ మండలాలు వికారాబాద్‌లో, కొన్నిమండలాలు జహీరాబాద్‌లో, కొన్ని మండలాలు మహబూబ్‌నగర్‌లో ఉండటాన్ని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ మండలాన్ని, నియోజకవర్గాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉండే విధంగా అధికారులను ఆదేశించారని, గార్ల, బయ్యారం మండలాలను ఖమ్మంజిల్లాలోనే ఉండేవిధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను దూరం చేయాలని ఆయన కోరారు.




## పబ్లిక్ టాయిలెట్ ప్రారంభించేది ఎప్పుడో..? అధికారులు పట్టించుకోండి...!



**కారేపల్లి,డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ మైన్ సీఎస్ఆర్ నిధుల నుండి నిర్మాణం పూర్తి చేసుకున్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ పర్యవేక్షణ ప్రధాన సమస్యగా మారనుంది. టాయిలెట్స్ చుట్టూ కాంపౌండ్ వాల్ ముందు భాగంగా రేకుల ఏర్పాటు మిగతా పనులు పూర్తి కాల్సి ఉంది. మండల కేంద్రానికి వచ్చే ప్రజా అవసరాలు నిమిత్తం టాయిలెట్స్ నిర్మాణం అవసరమని ఎంపీడీవో చంద్రశేఖర్ సింగరేణి సర్పంచ్ ఏ ప్రవతి చొరవతో డోలమైట్ మైన్ అధికారులతో సంప్రదించి పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అయితే 3నెలల క్రితమే సుమారు రూ. 6లక్షలకు పైగా నిధులతో నిర్మాణం పూర్తి అయిన కొన్ని స్వల్ప పనులు పూర్తి కాకపోవడంతో పాటు ఎన్నికల కోడ్ కూడా అమలులో ఉన్నందున ప్రారంభం ఆలస్యమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా మండల అధికారులు ప్రజా అవసరాలను గుర్తించి పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థులకు లాప్టాప్ వితరణ




**వైరా,డిసెంబర్25,ప్రభాతవార్త:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో బిటెక్ చదువుతున్న వైరాకు చెందిన సూరోజు అభిలాష్‌కు ఉన్నత చదువు నిమిత్త లాప్టాప్ అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు లాప్టాప్‌లే కాకుండా చదువు నిమిత్త ఆర్థిక సహాయం లయన్స్ డిస్ట్రిక్ట్ ద్వారా అందిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్ బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ కావడంతో ఎగిసిపడుతున్న త్రాగునీరు

**వైరా,డిసెంబర్25,ప్రభాతవార్త:**



వైరా బస్టాండ్ వెనుక ప్రధాన రోడ్డు మార్గంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై త్రాగునీరు ప్రధాన రహదారిపై ఎగిసిపడ టంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్ని గంటలు గడుస్తున్నప్పటికి మిషన్ భగీరథ అధికారులు మాత్రం పట్టించుకోలేదు. పైప్‌లైన్ లీకై భారీగా నారు రోడ్డుపై వృధాగా పోతుంది. దీంతో అటుగా వెళుతున్న ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైప్‌లైన్ నీరు ఎగిసి పడటంతో 20 అడుగుల మేర ఎత్తు నీరు విరజిమ్ముతుంది. దీంతో స్థానియులు మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించడంతో త్రాగునీటి సరఫరాను నిలిపివేశారు.

## తల్లాడలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



*తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి క్రీస్టియన్ సోదరులు భక్తి శ్రద్దలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. మల్లారంలో పాస్టర్ నిర్మల్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. వెంగన్నపేటలో మాజీ సర్పంచ్ అనుమోలు బుద్దిసాగర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, డి. వెంకటలాల్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు. తల్లాడలో పాస్టర్ పరంజ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## వీరంరాజు జ్ఞాపకార్ధం దుస్తులు పంపిణీ చేసిన అప్పలరాజు



*తల్లాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

దివంగత హోటల్ వ్యాపారి సరికొండ వీరంరాజు జ్ఞాపకార్ధం ఆయన కుమారుడు సరికొండ అప్పలరాజు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తల్లాడలో గల దళిత కాలనీలోని చర్చిలో తండ్రిపై ఉన్న మమకారంతో పేదలకు తన వంతు కర్తవ్యంగా దుస్తులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా తన తండ్రి జ్ఞాపకార్ధం తన కుటుంబ సభ్యులు రమణమ్మ, లక్ష్మీ పద్మావతి చొరవతో సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు

*నెల్లికుదురు,డిసెంబర్ 25, ప్రభాతవార్త*

ప్రభువైన ఏసుక్రీస్తు సర్వలోక రక్షకుడు అని మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు సత్యపాల్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఇంపిరీయల్ బాప్టిస్టు చర్చులో నిర్వహించిన ఏసుక్రీస్తు జన్మధిన వేడుకలకు ముఖ్య అతిధులుగా విచ్చేసి మాట్లాడుతూ....ప్రభువైన ఏసుక్రీస్తు సకల జీవులను రక్షించువాడన్నారు.ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ డేగా జరుపుకుంటామన్నారు.అ క్రీస్తు జన్మధిన కేక్‌ను కట్‌చేసి,మిఠాయిలు పంపిణీ చేశారు.నిరుపేదలకు దస్తుల పంపిణీ,అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కాసం లక్ష్మారెడ్డి ,పెరుమాండ్ల గుట్టయ్య,పులి వెంకన్న,రత్నపురం యాకయ్య,మౌనేందర్, సలుగు పూర్ణచందర్,మద్ది రాజేష్,అరుణ్ కుమార్,వెన్నం క్రాంతి,చట్ల యాకయ్య,సంఘ పెద్దలు బిట్ల లక్ష్మయ్య,అబ్రహాం,సాత్విక్ పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.....**

నర్సింహులపేట, రామన్నగూడెం, కౌంసల్యదేవిపల్లి, పెద్దనాగారం, వంతడుపల గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు.వేడుకలను పురస్కరించుకుని నృత్యాలు,కోలాటాలతో చేపట్టిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అనంతరం నిరుపేదలకు దస్తుల పంపిణీ,అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు.

## పసుమర్తి ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు



*కల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

కల్లూరు శాంతినగర్‌లో యూఈఎం చర్చి సభ్యులు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు టిసిసి అధ్యక్షులు బిషప్ సుదర్శనం, నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఎంపిటిసి కొండూరి కిరణ్‌కుమార్‌లు హాజరై కేక్ కట్ చేసి, క్రీస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఏసుక్రీస్తు సూచించిన మార్గంలో ప్రేమ, శాంతి, సమాధానం కలిగి జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రెవ. మానుకొండ కిరణ్ కుమార్, సంఘ పెద్దలు మాతిపోగు రమేష్, సతీష్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, దావీదు, శాంతి నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా సత్ సాంప్రదాయాన్ని కొనసాగించిన సండ్ర



*పెనుబల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని అడవిమల్లేల గ్రామంలో క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చర్చిలకు స్వీట్లు పంపిణీ చేసే సత్ సాంప్రదాయాన్ని గత 15 సంవత్సరాలుగా ఎలాగైతే కొనసాగిస్తున్నారో ఈ సంవత్సరం కూడా అదే విధంగా కొనసాగించారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఇటీవల ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తీర్పును భిన్నంగా ఇచ్చినా గత 15 సంవత్సరాలుగా శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఏ విధంగా అయితే అన్ని మతాల, అన్ని వర్గాల గౌరవాన్ని కాపాడుకుంటూ వచ్చారో అదే విధంగా ఈ సంవత్సరం కూడా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపించే కార్యక్రమాన్ని కొనసాగించారు. మండల పరిధిలోని సుమారు 160 చర్చిలకు సండ్ర అనుచరగణంతో క్రైస్తవ సోదరులకు చర్చిల్లో స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టేకులపల్లిలో క్రిస్మస్ వేడుకల్లో సండ్ర



*పెనుబల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. టేకులపల్లిలోని కుప్పెనకుంట్ల వెళ్ళే రోడ్డునందు గల చర్చిలో సండ్ర పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదినమైన ఈ రోజును ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ అని, ఆ ఏసు క్రీస్తు మనందరినీ చల్లగా చూస్తారని, చూడాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు కగనాల వెంకట్రావు, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి గౌరవ సలహాదారులు లక్కినేని వినీల్, పసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల సురేష్‌బాబు, భుక్యా ప్రసాద్, కోట ప్రభాకర్, పండు, కోట ప్రసాద్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, కొత్తగుండ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులతో కిటకిటలాడిన చర్చిలు

*కల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*





క్రైస్తవులు అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి చర్చిలలో, ప్రార్ధనా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మత గురువులు ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతతో ఉండాలని, బాల యేసు దీవెనలు అందరికీ ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కల్లూరు, చెన్నూరు, చంద్రుపట్ల, పేరువంచ, ముచ్చవరం, బత్తులపల్లి, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి తదితర గ్రామాలలో మత బోధకులు సురేష్, జోజిబాబు, సిఎస్ఐ మత బోధకులు, పలు సంఘాల పాస్టర్లు, ఉపదేశకులు బైబిల్ వాక్యాలను బోధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పలు చర్చిలలో ప్రార్ధనల్లో పాల్గొని భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

## దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణి



*కల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

కల్లూరు కొత్త బస్టాండ్ ఆవరణలో కల్లూరు మాజీ సర్పంచ్ స్వర్గీయ పసుమర్తి పద్మావతి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్ధం సత్తుపల్లి ఆర్టిసి వారి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు ఆర్ధిక సహాయంతో దివ్యాంగులకు 50 శాతం రాయితీతో బస్ పాస్‌లను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు మువ్వా యూత్ ఘన సన్మానం



*కల్లూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో సోమవారం మువ్వా యూత్ తరఫున పాస్టర్లను ఘనంగా సన్మానించారు. మువ్వా విజయ్‌బాబు అనుచరుడు మత్తి గోపాల్ గ్రామంలో ఉన్న ప్రతి చర్చిని సందర్శించి, అక్కడున్న గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మా శ్రీను, ముచ్చింతల అంజి, వేల్పుల బాబురావు, రాధాకృష్ణ, రమేష్, కొండ, కావేటి రామకృష్ణ, గుమ్మ భాస్కరరావు, మత్తిబాబు, చందర్‌రావు, నున్నా సతీష్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పాయ్ సేవలు చిరస్మరణీయం

నేలకొండపల్లి, ప్రభాతవార్త:

మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పాయ్ సేవలు చిరస్మరణీయమని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ కొనియాడారు. సోమవారం నేలకొండపలి ్లలోని బిజేపి కార్యాలయం నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్‌బిహారి వాజ్‌పాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ ప్రధాని అటల్‌బిహారి వాజ్‌పాయ్ చిత్రపటంకు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, పలువురు వృద్దులకు పండ్లు పంపిణీ చేసారు. బిజేపి సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, కోటి



హనుమంతరావులకు ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు పాగర్తి



సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు ఇస్లావత్ నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు వెంకటరమణమ్మ, నాయకులు కందరబోయిన రమ, క్రాంతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ

కామేపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్ళగూడెం క్రీస్తు అగ్ని అభిషేక మందిరంలో క్రిస్మస్ వేడుకలను సోమవారం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు బాలకృష్ణ, సపావట్ కిషన్, వసంత, బెంజిమెన్, ఫాస్టర్ ఏసోపు, చారి, భీమా, కీమా పాల్గొని చీరలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



## మూడవ రోజు వైభవోపేతంగా సాగిన రాపత్తు ఉత్సవం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా ఈ నెల 23వ తేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వారుల పరమపదోత్స వాలు(రాపత్తు ఉత్స వాలు) ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా సోమవారం శ్రీగోకులమండపం, శ్రీకృష్ణాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారు రాపతోత్స వాలలో భాగంగా భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్చరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ఆశీనులై శ్రీగోకులమండపం, శ్రీకృష్ణాలయం వద్దకు వద్దకు స్వయంగా పయనమై ప్రత్యేక సేవలు పొందారు. శ్రీగోకులమండపం, శ్రీకృష్ణాలయం నిర్వహకులు శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాపత్తు ఉత్స వాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద నివేదన చేశారు. కాగా శ్రీస్వామి వారి రాపత్తు ఉత్స వం నేడు శ్రీగోవింద మండపం (తాతగుడి)లో జరగనుంది.


## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నడిగూడెం, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా క్రైస్తవులు జరుపుకున్నారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. వేకువజామున చర్చిల్లో ప్రార్ధనలు చేసి కేకులు కట్ చేశారు. కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ ఆనందోత్సా హాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఫాస్టర్లు క్రిస్మస్ ప్రాధాన్యతను తెలియ జేశారు. ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి సుదినమని ఆయన జీవితం మానవా ళికి గొప్ప సందేశమన్నారు. చరిత్ర ఆధారాలకు ఆయన పుట్టుకే ప్రామాణి కంగా నిలిచిందన్నారు. ప్రేమ, కరుణ, దయ, జాలి కలిగి ఉండా లన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. నడిగూడెం, రామాపురం, తెల్ల బెల్లి, రత్నవరం, వల్లాపురం, సిరిపురం, రామచంద్రాపురం, వేణు గోపాల పురం, బృందావనపురం తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.

## 25 కేజీల కేక్ కట్ చేసిన లయన్ నీలి ప్రకాష్

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలోని ఏపీజీవీబీ బ్యాంకు దగ్గరలోని చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో మీకోసం మేమున్నాం టీం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ పాల్గొని ఫాస్టర్ డాక్టర్ ఎలిపె యేజుజీవంతో కలిసి 25 కేజీల క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి, దైవ జనులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. క్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందరూ సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని, సేవా తత్పరతతో మెలుగుతూ పక్కవారి ఉన్నతిని కోరుకోవాలని, మంచితనం, మానవత్వంలతో మెలగాలని కోరారు. ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతగా పేదల కష్టాలలో పాలు పంచుకోవడానికి కృషి చేయాలని వారు తెలిపారు.

## ట్రాక్టర్ బ్యాటరీల చోరీ

మునగాల, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ట్రాక్టర్ బ్యాటరీలు చోరీకి గురైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గడ్డం అనిల్, సిరికొండ వీరయ్యలకు చెందిన ట్రాక్టర్లు పొలం దుక్కి దున్నారు. తిరిగి పొలం దున్నే అవసరం ఉండడంతో రాత్రి అక్కడే ఉంచి రావడంతో గమనించిన గుర్తు తెలియని వ్యకు ్తలు బ్యాటరీల చోరీకి పాల్పడి రెండు ట్రాక్టర్ల బ్యాటరీలను చోరీ చేశారు. ఈ బ్యాటరీ విలువ సుమారు ఒక్కొక్కటి రూ. 8 వేలు ఉంటుందని భాదితులు తెలిపారు. అసలే కాలువ నీరు రాక బావులు, బోర్లపై ఆధారపడి కొద్ది మొత్తంలో దున్నుతున్న నేపథ్యంలో ట్రాక్టర్ అక్కడ పెట్డడంతో ఇటీవ కాలంలో ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీకి గుర ఇబ్బందులకుగ ఉరవుతున్నట్లు భాదితులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేసినట్లు భాదితులు తెలిపారు.

### కనకదుర్గ ఆలయంలో చోరీ:

మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం రాత్రి చోరీకి పాల్పడినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 65వ నెంబర్ జాతీయ పక్కనే నివాసాల మధ్యనే ఉన్న ఆలయంలో చోరీకి పాల్పడిన దుండగలు హుండీలోని నగదును అపహరించి హుండీని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గతంలో కూడా ఈ ఆలయంలో చోరీకి పాల్పడి హుండీలోని నగదును చోరీ చేసినట్ల తెలిపారు.




## ఘనంగా భక్తిశ్రద్దలతో క్రిస్మమస్ వేడుకలు



గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:

సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన పర్వధినాన్ని పురష్కరించుకొని మండలంలో ఏసుక్రీస్తు భక్తులు సోమవారం మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మండలంలోని గార్ల, జీవంచిపల్లి, పోచారం, పినిరెడ్డిగూడెం, రాంపురం, నగరం, యాదనాయకపురం, ముల్కనూరు, సీతంపేట, వివిధ గ్రామాలలోని ఆర్‌సిఎం, సిఎస్ఐ, పెంతేకోస్తు, చర్చిలలో క్రైస్తవులు భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇంధిరానగర్, అంబేద్కర్ నగర్ లలోని చర్చిలలో క్రైస్తవులు భక్తిశ్రద్దలతో సర్వలోక రక్షకుడు, శాంతి మార్గదర్శకుడు ఏసుక్రీస్తును భక్తిగా ప్రార్ధనలతో వేడుకున్నారు. ఆర్‌సిఎం చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో ఫాస్టర్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతు సాటి మనుషులతో ప్రేమ, దయ, కరుణ త్యాగం యేసు జీవితం అందరికి బోదపడేలా చేసిందని సూచించారు. సర్వలోక రక్షకుడు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని, ప్రేమతో దేనినైనా జయించవచ్చని ఆయన జీవితం ప్రపంచానికి మార్గనిర్ధేశం చేసిందని అన్నారు. అనంతరం హిందు, ముస్లీం సహోదరులతో మేరీక్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలుపుకొని కులాలు వేరైనా మనమంతా ఒక్కటేనని చాటారు. జడ్పీటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సొసైటి చర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచులు అజ్మీర బన్సి లాల్, వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మూడ్ శివాజీచౌహన్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి సుజాత, రాజకుమారి, నాగరాజు, గుండెబోయిన నాగమణి, మంజుల, వివిధ పార్టిల నాయకులు, అధికారులు మండల క్రైస్తవ సహోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా చర్చిలకు చెందిన ఫాస్టర్ల్ జాన్‌పాల్, జోసఫ్, థామ్సన్, మతబోదకులు, కులపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



గార్ల, డిసెంబర్25 ప్రభాతవార్త:

లోకరక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటున్న క్రీస్‌మస్ వేడుకలలో భాగంగా సోమవారం ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యతో కలిసి మండల నాయకులు క్రైస్తవ మతస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్‌మస్ వేడుకలను పరష్కరించుకొని ఇల్లందు పట్టణ ప్రసిడెంట్ దొడ్డ డానియల్ తన స్వగ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధజగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్యను కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో కలిసి వారి కుటుంబానికి క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రసిడెంట్ ధనియాకుల రామారావు, టిపిసిసి సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జ్ గుడిచుట్టు నవీన్‌యాదవ్, తదితరులున్నారు.

## -పర్ణశాలలో పోటెత్తిన భక్తజనం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల ఆలయానికి భక్తులు పోటెత్తారు. భద్రాచల రాముని దర్శనం అనంతరం అనేక మంది భక్తులు పర్ణశాల పయనమయ్యారు. అధికారులందరూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల

ఖమ్మం,డిసెంబర్ 25, ప్రభాతవార్త :

స్థానిక చర్చి కాంపౌండ్‌లోని సీఎస్ఐ చర్చిలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చి ఫాదర్, బిషప్‌లు ఇద్దరు మంత్రులకు ఆశీర్వచనలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.... క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచ, దేశవ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో జరుపుకునేది క్రిస్మస్ పండుగ అని అన్నారు.



క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు, అడ్వాన్స్‌గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. ప్రభువు ఆశీస్సులతో ప్రజలకు మంచి పాలన ఇచ్చే విధంగా ప్రభువు శక్తిని ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

# నేటి నుండి క్రికెట్ పండుగలు

## -నెహ్రూ కప్ విజయవంతానికి కృషి చేయాలి .. వ్యవస్థాపకులు

భద్రాచలం, ప్రభాతవార్త :

నేటి నుండి భద్రాచలంలో క్రికెట్ పండుగలు ప్రారంభం కానున్నాయి. నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీల నిర్వహణకు రంగం సిద్ధమైంది. డిశంబర్ 26 నుండి జనవరి 27 వరకు ఈ క్రికెట్ పోటీలు జరగనున్నాయి. నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను 1994వ సంవత్సరంలో పోతాడి దుర్గా అశోక్ (కేటీపీఎస్ ఎంప్లాయి), తోటమళ్ళ బాలయోగి (లెక్చరర్, భద్రాచలం) ప్రారంభించిన విషయం విధితమే. ఆనాటి నుండి నేటి వరకు వరుసగా 28వ సంవత్సరం కూడా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు జరుగుతుండడం విశేషం. ఈ సారి 28వ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను స్వర్గీయ తాళ్ళూరి భారతీదేవి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నారు. ఈ సారి విజేతకు రూ.50వేలు, రన్నర్‌కు రూ.30వేలు, సెమీస్‌కు చేరిన వారికి రూ.10వేలు, వివిధ రకాల ట్రోఫీలు అందజేస్తున్నారు. విజేతకు నగదు బహుమతితో పాటు సెమీస్‌కు చేరిన వారిని మొత్తం రూ.70వేల నగదును తాళ్ళూరి పంచాక్షరయ్య ట్రస్ట్ తరుపున అందజేస్తున్నారు. రన్నర్స్‌కు రూ.30వేల నగదును ప్రకాష్ ప్రాజెక్ట్స్ ఖమ్మం వారు అందజేస్తున్నారు. డాక్టర్ పాల్‌రాజ్ ఇంజనీరింగ్ కళాశాల తరుపున ఛైర్మన్ వరలక్ష్మి రూ.50వేలు అందజేస్తున్నారు. క్రీడాకారులకు భోజన సౌకర్యాన్ని భద్రాచలం ఎమ్మెల్యే



డా.తెల్లం వెంకట్రావు ఏర్పాటు చేశారు. ఇంకా అనేకమంది పట్టణ ప్రముఖులు టోర్నమెంట్‌కు సహకరిస్తున్నారు. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మీదుగా మారుమూల ఏజెన్సీ ప్రాంతం భద్రాచలంలో 28 సంవత్సరాలుగా టోర్నమెంట్ నిర్వహిస్తూ ఉండడం తెలుగు రాష్ట్రాల్లో ఇది ఒక పెద్ద రికార్డుగానే చెప్పవచ్చు. ఆ ఘనత భద్రాచల పుణ్యక్షేత్రానికి దక్కింది. టోర్నమెంట్ నిర్వహణకు మైదానంలో క్రికెట్ పిచ్‌ను ఏర్పాటు చేశారు. మైదానాన్ని అందంగా తీర్చిదిద్ది గ్రౌండ్ నలు వైపులా షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలో, మైదానంలో స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎంపైర్స్ పర్యవేక్షణలో క్రికెట్‌మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 24 క్రికెట్ జట్లకు ఏడాది టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశాన్ని నిర్వహకులు కల్పించారు. స్నేహ పూర్వక మ్యాచ్‌లు కూడా నిర్వహిస్తున్నారు.

-నెహ్రూ కప్ విజయవంతంకు కృషి చేయాలి

-నెహ్రూ కప్ వ్యవస్థాపకుడు బాలయోగి

భద్రాచలం దివ్యక్షేత్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిశంబర్ 26 నుండి జనవరి 27 వరకు జరిగే నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెహ్రూ కప్ వ్యవస్థాపకుడు తోటమళ్ళ బాలయోగి పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలం క్రీడా మైదానంలో జరిగే పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. డిశంబర్ 26 నుండి జనవరి 7 వరకు జరిగే నెహ్రూ కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. మొత్తం 24 టీంలు ఈ సారి టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు వెల్లడించారు. తొలి రెండు రోజులు స్నేహపూర్వక మ్యాచ్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్ మ్యాచ్‌లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎంపైర్స్ పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు రెండు మ్యాచ్‌లు ఉంటాయని వెల్లడించారు. నెహ్రూకప్ నిర్వహణకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ అధ్యక్షుడు అల్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్కే అజీమ్, కుంచాల రాజారాం, ఉడతా రమేష్, సహాయ కార్యదర్శులు గుమ్ములూరి శ్రీనివాసరావు, బాల మురళీకృష్ణ, ఆనంద్‌పాల్, తిరుమలరావు, టీవీ సురేష్‌బాబు, భిక్షం రావు, చందు,బల్లు, గోపి, ప్రవీణ్, శ్రీను, ఏసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

## -మణుగూరు ఏరియాలో కౌంటింగ్, పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన డిఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 25 :

ఈ నెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని మణుగూరు డిఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌లో కౌంటింగ్ కేంద్రం, గనుల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను సందర్శించి పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఏరియాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఈ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. సింగరేణి ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ రమాకాంత్, ఏడూళ్ల బయ్యారం సీఐ శివప్రసాద్, అశ్వాపురం సీఐ రవీందర్, ఎస్సైలు శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా :

తిరుమలాయపాలెం,

కూసుమంచి,

మధిర

మధిర టౌన్

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364


# ప్రజాపాలనపై నేడు మంత్రుల సమీక్ష

## - జిల్లా నుంచి అధికారులు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశం

కొత్తగూడెం, డిసెంబర్ 25 – ప్రభాతవార్త:

ఈ నెల 26వ తేదీ మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి, ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజా పాలన కార్యక్రమంపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, అధికారులు పాల్గొనాలని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం ఉంటుందని జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమంలో 8 పనిదినాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ప్రతీ రోజు రెండు షిఫ్టుల్లో గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుందని, ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకటి, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరొకటి నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలు డిసెంబర్ 31, జనవరి 1వ తేదీన మినహాయించి డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించాలని చెప్పారు. ప్రజా పాలనలో మహాలక్ష్మీ పథకం, రైతుభరోసా, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్లు పథకం, చేయూత పథకం కోసం దరఖాస్తులు స్వీకరించడం, వాటి విధివిధానాలపై చర్చ ఉంటుందన్నారు. జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో నిర్వహణకు షెడ్యూల్ తయారు చేసినట్లు చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో భాగంగా ప్రతీరోజు వచ్చిన దరఖాస్తులు ఆన్‌లైనర్‌తో పాటు నివేదికలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత పాల్గొన్నారు.

